# జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

SV6 NEWS
సమగ్ర సమాచార వారధి

సంపుటి :12 సంచిక :297 శుక్రవారం 26-6-2026 పేజీలు:8 వెల:3


https://www.epaperjournalistdiary.com/


# మరణ మృదంగం

## వెనుజువెలాలో భారీ భూకంపం

40 సెకండ్ల వ్యవధిలో రెండు శక్తివంతమైన భూకంపాలు

- 164 మంది దుర్మరణం, 1000కి పైగా క్షతగాత్రులు: దేశాధ్యక్షురాలు
- మృతుల సంఖ్య 10 వేల నుంచి లక్ష వరకు ఉండవచ్చు: యూఎస్‌జీఎస్
- విపత్తు జోన్‌గా మారిన లాగైర్వా
- ఆపన్న హస్తం అందించిన అంతర్జాతీయ సమాజం
- ముందుగానే హెచ్చరించిన గూగుల్



జాతీయ సెలవు దినం కావడంతో, సాయంత్రం వేళ అందరూ కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతున్నారు. అప్పుడే ఒక అనుకోని ప్రమాదం వారిని వెంటాడింది. కేవలం నిమిష వ్యవధిలోనే వారి నవ్వులను చిదిమేసింది. దక్షిణ అమెరికా దేశమైన వెనెజువెలాలో భారీ భూకంపం ఒకటి దరుచుకుంది. రెండు నిమిషాలు కేవలం 65 సెకన్ల పాటు వచ్చిన ఎర్త్ క్వేక్‌కు పలు నగరాలు, పట్టణాల్లో లక్షలాది ఇళ్లు, భవనాలు కుప్పకూలాయి. అమెరికాకు చెందిన సంస్థ అంచనా ప్రకారం ఈ ఘోర భూకంపంలో దాదాపు 10వేల మంది ప్రజలు మరణించి ఉండొచ్చన్న అంచనాలు భయాన్ని కలిగిస్తున్నాయి.

2











## గతం మర్చిపోండి.. పొరపాట్లు జరగవు

- వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమే ...
- కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు కార్డులు
- రేవంత్ రెడ్డి పాలనలో రియల్ ఎస్టేట్ దివాళా
- గత ప్రభుత్వంలోనే షాబాద్‌కు భారీగా పెట్టుబడులు
- కార్యకర్తలకు కెటిఆర్ భరోసా

**వికారాబాద్,**
వచ్చే ఐదేళ్లు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్యకర్తల బాగోగులు, ప్రజల సంక్షేమం రెండింటిని బ్యాలెన్స్‌గా నడిపించే బాధ్యత నాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసానిచ్చారు. 2028లో మీ అందరి దయతో కేసీఆర్ ముఖ్యమంత్రి అయితరు.. అయిన తర్వాత నేను బాధ్యత తీసుకుంటా..అన్నారు. మీకు రావాల్సిన పదవులు.. జరుగాల్సిన లాభం. మీకు కోరుకునే గౌరవం వచ్చే విధంగా చేసే బాధ్యత నాది. గతం మరిచిపోండి.. చిన్నచిన్నపొరపాట్లు జరిగి ఉండొచ్చు. ఇక్కడ ఉద్యమంలో పనిచేసిన బిడ్డలు కూడా ఉన్నారు. వాళ్లకు కూడా అయ్యో మాకు జరుగాల్సిన న్యాయం జరుగలేదనే భావన ఉండొచ్చు. నేను వారందని ప్రార్థిస్తున్నానని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం, ఎస్ఐఆర్ శిక్షణా

-మిగతా 2 లో

# తుంగభద్రకు పూర్వవైభవం

## మూడు రాష్ట్రాల రైతులకు జలభరోసా

- ఒకే వేదికపై ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, డీకే శివకుమార్
- 33 క్రెస్ట్ గేట్ల పునరుద్ధరణతో తుంగభద్ర ప్రాజెక్టుకు పూర్వవైభవం
- నదుల అనుసంధానమే దేశ జల సమస్యలకు శాశ్వత పరిష్కారం : చంద్రబాబు
- ఎల్ నినో ప్రభావంతో నీటి వినియోగంలో పొదుపు అవసరం
- రాష్ట్రాలు వేరైనా రైతుల సంక్షేమమే ఉమ్మడి లక్ష్యం
- హోస్పేటలో తుంగభద్ర ప్రాజెక్టు 33 నూతన క్రెస్ట్ గేట్లను ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అమరావతి:**
దక్షిణ భారతదేశంలో కీలక జలవనరుల సాధక ప్రాజెక్టుగా పేరుగాంచిన తుంగభద్ర జలాశయం కొత్త గేట్లతో పునరుద్ధృతం సంధర్భముంది. కర్ణాటక రాష్ట్రంలోని విజయనగర జిల్లా హోస్పేటలో గురువారం నిర్వహించిన తుంగభద్ర ప్రాజెక్టు 33 నూతన క్రెస్ట్ గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కలిసి ఈ గేట్లను లాంఛనంగా ప్రారంభించారు. మూడు రాష్ట్రాల ప్రజాప్రతినిధులు, నీటిపారుదల శాఖ మంత్రులు, ఉన్నతాధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్న

-మిగతా 2 లో







## భారత పౌరులకు కేంద్రం షాక్..

- భారీగా పెరగనున్న పాస్‌పోర్ట్ ధరలు..
- జూలై 1 నుంచి అమలు
- 14 ఏళ్ల తర్వాత కేంద్రం తొలిసారి నిర్ణయం
- రూ.2,500కు చేరిన 36 పేజీల సాధారణ రుసుము
- 36 పేజీల తత్కాల్ ఫీజు రూ.5,000గా ఖరారు
- డూప్లికేట్ తత్కాల్ పాస్‌పోర్ట్‌కు రూ.8,500 వరకు వసూలు


2



## చైనా సవాళ్లే లక్ష్యంగా భారత రక్షణ వ్యూహాలు

- పాకిస్తాన్ నుంచి చైనా వైపు మళ్లిన రక్షణ వ్యూహాలు
- సైన్యంలోకి 3,000 కిలోమీటర్ల పైచిలుకు శ్రేణి క్షిపణులు
- భారత్ వద్ద 24 'అగ్ని-5' ఖండాంతర క్షిపణులు: సిప్రి
- రికార్డు స్థాయిలో రూ.1.78 లక్షల కోట్లకు రక్షణ ఉత్పాదన
- అధునాతన డ్రోన్లు, సాంకేతిక బదిలీపై ప్రత్యేక దృష్టి

2



## అమెరికా-ఇరాన్ దౌత్య చర్చలు సఫలం

- సురక్షితంగా సరిహద్దులు దాటిన 30 భారత నౌకలు
- క్యూ లైన్‌లో వేచి ఉన్న మరో 26 షిప్‌లు
- మూడు నౌకల్లో ఇంధనం.. పదింటిలో ఎరువుల లోడ్
- తమిళనాడు, కేరళ తీరాలకు చేరిన గ్యాస్ ట్యాంకర్లు
- సాఫీగా సాగనున్న ముడిచమురు, ఎల్‌పీజీ రవాణా
- కొనసాగుతున్న నౌకాదళ 'ఆపరేషన్ ఊర్జ సురక్ష'

**న్యూఢిల్లీ**
ప్రపంచ ఇంధన సరఫరాకు అత్యంత కీలకమైన 'హర్మూజ్ జలసంధి' లో నెలకొన్న ఉద్రిక్తతలు ఎట్టకేలకు తగ్గుముఖం పట్టాయి. అమెరికా, ఇరాన్ దేశాల మధ్య జరిగిన దౌత్యపరమైన చర్చలు సఫలం కావడంతో ఈ సముద్ర మార్గంలో నౌకల రాకపోకలు మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. ఈ పరిణామం మన దేశానికి పెద్ద ఊరటనిచ్చింది.

-మిగతా 2 లో

# ఉద్యోగులకు 'ప్రజా ప్రభుత్వం' బంపర్ ఆఫర్

## ఉచిత బీమా, పీఆర్సీపై సీఎం హామీ

- రాష్ట్ర ఉద్యోగులు, పెన్షనర్లకు ఉచిత ప్రమాద బీమా
- 14 బ్యాంకులతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు
- కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వర్తింపు
- ప్రమాద బీమా కవరేజీ రూ.1 కోటి నుంచి రూ.1.5 కోట్లు
- విమాన ప్రమాద బీమా రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్లు
- పీఆర్సీ హామీని తప్పకుండా అమలు చేస్తామని సీఎం స్పష్టం



**తెలంగాణ బ్యూరో:**
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడిన సీఎం, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమాద బీమా కల్పించేందుకు బ్యాంకులతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. సింగరేణి ఉద్యోగులకు ఒక్క రూపాయి ప్రీమియం చెల్లించకుండా రూ.1 కోటి ప్రమాద బీమా అందించిన విధానం తనకు స్ఫూర్తినిచ్చిందని ఆయన పేర్కొన్నారు. ప్రమాదవాళ్లకు మరణించిన 4గ మంది సింగరేణి కార్మికుల

-మిగతా 2 లో



## 27న భద్రాచలం దేవస్థానం అభివృద్ధి పనులకు శ్రీకారం

- ఆగమశాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి పనులు
- యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి
- అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం

2

## ప్రశ్నించిన వారు దేశద్రోహులారా?




- ప్రమాదంలో కోట్లాది మంది యువత భవిష్యత్తు
- క్షమాపణ చెప్పి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి
- ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాల్సిందిపోయి బదులుగా విమర్శిస్తోంది
- విద్యార్థుల భవిష్యత్తు కోసం నేను ఎప్పటికీ గళం విప్పుతూనే ఉంటా కేంద్ర ప్రభుత్వ తీరుపై రాహుల్ గాంధీ

2

# భారత్‌పై అభిమానం చాటుకున్న ఇటలీ ప్రధాని..

**-ఢిల్లీ పర్యటనపై తన పుస్తకంలో ఆసక్తికర అంశాలు**



**న్యూఢిల్లీ జూన్ 25 జర్నలిస్టు డైరీ,** ఇటలీ ప్రధాని జార్జియా మెలోని కి భారత్ పై ఉన్న ప్రత్యేక అభిమానం మరోసారి అంతర్జాతీయంగా హాట్ టాపిక్‌గా మారింది. ప్రధాని నరేంద్ర మోదీ ఆమెకు మెలోడీ చాక్లెట్లు కానుకగా ఇచ్చిన విజువల్స్ ఇప్పటికే సోషల్ మీడియా లో వైరల్ అయ్యాయి. తాజాగా ఆమె రాసిన సరికొత్త పుస్తకం 'జార్జియాస్ విజన్ లో భారత్ పర్యటనకు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు.ఢిల్లీ పర్యటనలో తనకు లభించిన గ్రాండ్ వెల్‌కమ్ గురించి రాస్తూ... రోడ్డుకు ఇరువైపులా తన భారీ పోస్టర్లను చూసి మురిసిపోయానని మెలోని తన కొత్త పుస్తకంలో పేర్కొన్నారు. ఆ సమయంలో తన పక్కనే ఉన్న ఇటలీ ఉప ప్రధాని ఆంటోనియో తజని తనతో మాట్లాడుతూ.. 'ఈ క్రేజ్ చూస్తుంటే మీరు గనుక ఢిల్లీ నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో పోటీచేస్తే కనీసం 10 లక్షల మెజారిటీతో గెలుస్తారు' అని చమత్కరించిన విషయాన్ని గుర్తుచేశారు. 2023లో రైసినా డైలాగ్, జీ20 సదస్సుల కోసం రెండుసార్లు భారత్‌లో పర్యటించిన మెలోని.. 'అడుగడుగునా నా ఫొటోలతో స్వాగతం పలికిన భారత్‌కు థాంక్స్' అంటూ మన దేశంపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

# యాపిల్ యూజర్స్‌కు షాక్..

**-మ్యాక్‌బుక్, ఐప్యాడ్ ధరల పెంపు**



**న్యూఢిల్లీ జూన్ 25 జర్నలిస్టు డైరీ,** ప్రముఖ టెక్ దిగ్గజం యాపిల్ తన వినియోగదారులకు భారీ షాకిచ్చింది. భారత్‌లో మ్యాక్‌బుక్, ఐప్యాడ్ ఉత్పత్తుల ధరలను భారీగా పెంచింది. కొన్ని ఎంపిక చేసిన మోడళ్లపై ఏకంగా లక్ష రూపాయల వరకు ధర పెరగడం గమనార్హం. సవరించిన ఈ కొత్త ధరలు కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌లో గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేథ కోసం పెరుగుతున్న డిమాండ్‌తో మెమొరీ, స్టోరేజ్ చిప్‌ల ధరలు అమాంతం పెరిగాయి.ఈ భారాన్ని ఇకపై భరించలేమని, అందుకే ధరలు పెంచాల్సి వస్తోందని యాపిల్ సీఈఓ టిమ్ కుక్ కొద్దిరోజుల క్రితమే సంకేతాలిచ్చారు. తాజా పెంపుతో మ్యాక్‌బుక్ ప్రో 14-అంగుళాల (ఎం5 మాక్స్ వేరియంట్) ధరపై ఏకంగా రూ.1,00,000 పెరిగింది. బేస్ మ్యాక్‌బుక్ ప్రో 14 అంగుళాల మోడల్‌పై రూ.70,000, మ్యాక్‌బుక్ ఎయిర్ 13 అంగుళాలపై రూ.30,000, ఐప్యాడ్ ఎయిర్ 11 అంగుళాల మోడల్‌పై రూ.25,000 మేర ధరలు పెరిగాయి. స్పేర్ పార్ట్స్ ధరలు ఇంత వేగంగా, ఈ స్థాయిలో పెరగడం ఎప్పుడూ చూడలేదు. ఇప్పటివరకు వినియోగదారులపై భారం పడకుండా జాగ్రత్త వహించాం, కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ధరల పెంపు అనివార్యమైంది' అని యాపిల్ సంస్థ వెల్లడించింది. దిగుమతి సుంకాల కారణంగా ఇప్పటికే భారత్‌లో అధిక ధరలు చెల్లిస్తున్న వినియోగదారులకు ఈ పెంపు మరింత భారంగా మారనుంది. ముఖ్యంగా విద్యార్థులు, నిపుణులు, కొత్తగా యాపిల్ ఉత్పత్తులను కొనుగోలు చేయాలనుకునే వారిపై ఇది తీవ్ర ప్రభావం చూపనుంది. భారత్‌లోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా యాపిల్ తన ఉత్పత్తుల ధరలను పెంచింది. మ్యాక్‌బుక్, ఐప్యాడ్‌లతోపాటు హోమ్‌పాడ్, యాపిల్ టీవీ ధరలను కూడా కంపెనీ సవరించింది.


# పౌరసత్వానికి పాస్‌పోర్ట్ ధ్రువీకరణ కాదు..

**విదేశాంగ శాఖ స్పష్టం**



**న్యూఢిల్లీ జూన్ 25 జర్నలిస్టు డైరీ,** : పాస్‌పోర్ట్ అనేది కేవలం అంతర్జాతీయ ప్రయాణాల కోసం జారీచేసే పత్రం మాత్రమేనని, అది పౌరసత్వాన్ని ధృవీకరించే నిరూపణ పత్రం కాదని విదేశాంగ మంత్రిత్వశాఖ (ఎంఈఏ) స్పష్టం చేసింది. భారత పౌరులకు మాత్రమే పాస్‌పోర్టును జారీ చేసినప్పటికీ, అది పౌరసత్వాన్ని నిర్ధారించే పత్రం కాదని పేర్కొన్నది. 'పాస్‌పోర్ట్ సేవా దివస్' సందర్భంగా విదేశాంగ శాఖ జారీచేసిన ఈ ప్రకటన మరోమారు దేశంలో పౌరసత్వానికి కచ్చితమైన ఆధారాలు ఏవనే అంశంపై చర్చకు దారితీసింది.ఈ ప్రకటనలో పాస్‌పోర్ట్ అనేది అంతర్జాతీయ ప్రయాణాలను సులభతరం చేయడం కోసం ప్రభుత్వం జారీ చేసే ప్రాథమిక ప్రయాణ పత్రం మాత్రమేనని తెలియజేసింది. ఇది భారత ప్రభుత్వ ఆస్తి అని, దానిని ప్రభుత్వం ఆదేశించినప్పుడు తిరిగి అప్పగించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. కాగా ఇటీవల సుప్రీంకోర్టు 'ఆధార్' అనేది పౌరసత్వానికి కచ్చితమైన నిరూపణ కాదని, అది కేవలం గుర్తింపు పత్రమేనని తెలిపింది. దాంతో దేశంలో పౌరసత్వానికి సరైన ఆధారం ఏమిటంటూ పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

# జమ్మూ కాశ్మీర్‌లో భూకంపం



**హైదరాబాద్ జూన్ 25 జర్నలిస్టు డైరీ,** జమ్మూ కాశ్మీర్ పరిధిలో గురువారం స్వల్ప భూకంపం సంభవించింది. లోయలోని పుల్వామా, పహల్గాం పరిసర ప్రాంతాల్లో భూమి కంపించింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అధికారిక భూకంప మ్యాపింగ్ డేటా ప్రకారం.. ఈ భూకంపం రిక్టర్ స్కేలుపై 3.5 తీవ్రతతో నమోదైంది. గురువారం తెల్లవారుజామున 02:36:49 గంటల సమయంలో ఈ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి.

# భారత్-బంగ్లాదేశ్ మధ్య టూరిస్ట్ వీసా సేవలు ప్రారంభం..

**రెండేళ్ల తర్వాత బంగ్లాదేశీయులకు అనుమతి**



**న్యూఢిల్లీ జూన్ 25 జర్నలిస్టు డైరీ,** ఇటీవలి కాలంలో భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు కాస్త బలపడుతున్నాయి. ఇరు దేశాల మధ్య ఇటీవలే దౌత్య సేవలు ప్రారంభమయ్యాయి. రాయబార కార్యాలయాలు రెండు దేశాల్లో పని చేస్తున్నాయి. ఈ అంశంలో తాజాగా మరో ముందడుగు పడింది. రెండు దేశాల మధ్య టూరిస్ట్ వీసా సేవలు ప్రారంభం కానున్నాయి. దాదాపు రెండేళ్ల తర్వాత ఈ సేవలు ప్రారంభమవుతుండటం విశేషం. ఈ విషయాన్ని బంగ్లాలో భారత రాయబారి దినేష్ త్రివేది వెల్లడించారు. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని వీసా జారీ కేంద్రాన్ని సందర్శించిన ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ నెల 28 నుంచి టూరిస్ట్ వీసా సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీని ద్వారా బంగ్లాదేశ్ నుంచి ఇండియా రావాలనుకునే వారికి భారత పర్యాటక వీసాలు జారీ అవుతాయి. అలాగే, అనారోగ్యంతో బాధపడుతున్న బంగ్లా పౌరులు ఇండియాలో వైద్యం చేయించుకోవాలి అనుకుంటే.. మానవతా కోణంలో స్పందించి ఇండియాకు మెడికల్ వీసాలు కూడా జారీ చేస్తామని దినేష్ త్రివేది తెలిపారు. వీసాల జారీకి బంగ్లాలో ఐదు కేంద్రాల్ని ఏర్పాటు చేశారు. అవి ఢాకా, రాజ్‌షాహి, ఛిట్టగాంగ్, సిల్హెట్, ఖుల్నా. కొంతకాలంగా ఇండియా, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. 2024లో అక్కడి ఇందిరా గాంధీ కల్చరల్ సెంటర్‌ను ధ్వంసం చేయడం నుంచి, భారత వీసా జారీ కేంద్రాలపై దాడులు వంటి కారణాలతో 2024 నుంచి వీసాల జారీ నిలిచిపోయింది. అప్పటి బంగ్లా పాలకుడు యూనస్ అనుసరించిన వైఖరి కూడా ఇందుకు కారణం. ఇదే సమయంలో అక్కడ హిందువులపై దాడులు, బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆశ్రయమివ్వడం వంటివి రెండు దేశాల మధ్య దూరాన్ని మరింత పెంచాయి. అయితే, ఇటీవల బంగ్లాలో జరిగిన ఎన్నికల్లో విజయం అనంతరం గత ఫిబ్రవరిలో తారిఖ్ రెహమాన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక ఇరు దేశాల మధ్య సంబంధాలు నెమ్మదిగా బలపడుతున్నాయి. దీనిలో భాగంగా రెండు దేశాల మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలు మెరుగయ్యాయి. తాజాగా వీసా జారీని కూడా ఇండియా ప్రారంభించింది.

# రాహుల్ గాంధీపై శివరాజ్‌సింగ్ తనయుడు పరువునష్టం దావా..


**-వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేస్తూ కోర్టులో రాహుల్ పిటిషన్**



**న్యూఢిల్లీ జూన్ 25 జర్నలిస్టు డైరీ,** కాంగ్రెస్ సీనియర్ లీడర్, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ క్షమాపణలకు అంగీకరించారు. గతంలో మాజీ సీఎం, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ తనయుడు కార్తికేయ సింగ్‌పై తాను చేసిన వ్యాఖ్యలకు విచారం వ్యక్తం చేస్తున్నట్లు కోర్టుకు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలివి. గతంలో పనామా పత్రాలకు సంబంధించి వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై రాహుల్ గాంధీ అప్పట్లో మాట్లాడారు.2018లో, మధ్యప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల సందర్భంగా ఝబ్వాలో నిర్వహించిన ఒక ర్యాలీలో రాహుల్ గాంధీ మాట్లాడారు. పనామా పత్రాలకు, శివరాజ్ సింగ్ చౌహాన్ తనయుడు కార్తికేయ సింగ్‌కు సంబంధం ఉందని ప్రస్తావించారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీపై కార్తికేయ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలతో తన పరువుకు నష్టం కలిగిందని, అనవసరంగా, ఆధారాలు లేకుండా తన పేరు ప్రస్తావించారని కార్తికేయ సింగ్ అన్నారు. దీంతో రాహుల్ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీపై కార్తికేయ సింగ్.. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ కోర్టులో పరువునష్టం దావా దాఖలు చేశారు. దీనిపై విచారించిన కోర్టు రాహుల్ వ్యాఖ్యల్ని తప్పుబట్టింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ మధ్యప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. క్షమాపణలు చెప్పేందుకు అంగీకరించారు. తాను చేసిన వ్యాఖ్యలు కార్తికేయను ఉద్దేశించినవి కావన్నారు.తన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేస్తున్నట్లు రాహుల్ తెలిపారు. ఈ కేసు తదుపరి విచారణ జస్టిస్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ నేపథ్యంలో హైకోర్టులో సమర్పించిన వివరాల్ని భోపాల్ కోర్టుకు అందించారు. గతంలోనే ఈ కేసు విచారణ కోసం కోర్టు రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసింది. వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించింది. ఆయన తరఫున న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపించారు.

# పైథాన్ బ్రీడర్‌ను పట్టించిన కరెంటు బిల్లు..


**300కు పైగా కొండచిలువలు స్వాధీనం**



**న్యూఢిల్లీ జూన్ 25 జర్నలిస్టు డైరీ,** చైనాలో ఓ వ్యక్తి ఇంటి నుంచి సుమారు 300కుపైగా కొండచిలువల(గ్రావ్ష్ట్రశీఅం)ను స్వాధీనం చేసుకున్నారు. అతను పైథాన్ సర్పాలను బ్రీడింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. ఆ ఘటనకు చెందిన వివరాలు ఇలా ఉన్నాయి. జీజియాంగ్ ప్రావిన్సులో ఉన్న తైజావూ లో పోలీసులు ఓ ఇంటిని రెయిడ్ చేశారు. ఆ ఇంట్లో వాళ్లకు 309 పైథాన్ సర్పాలు చిక్కాయి. ప్లాస్టిక్ బాటిళ్లలో వాటిని అన్ని రూముల్లో పెట్టాడతను. అయితే ఆ ఇంటికి సమీపంలో ఉన్న ఓ కొండల్లో తొలుత ఓ వ్యక్తి అరుదైన కొండచిలువ సర్పాన్ని గుర్తించాడు. దీంతో ఆ విషయాన్ని అతను స్థానిక అధికారులకు తెలియజేశాడు. అయితే అరుదైన ఆ జాతి సర్పాలను చైనా చట్టాల ప్రకారం నిషేధిస్తారు. కానీ ఆ పైథాన్ సర్పం కనబడడం వల్ల.. సరీసృపాల నిపుణులు దాని గురించి ఆరా తీశారు. ఎవరో ఒకరు ఆ ప్రాంతంలో వాటిని పెంచుతున్నట్లు అనుమానించారు. ఇక పైథాన్ నిపుణుల ప్రకారం ఆ వ్యక్తి కోసం వేట కొనసాగించారు.కొండచిలువ సర్పాలను బ్రీడింగ్ చేయాలంటే కనీసం 20 నుంచి 30 డిగ్రీల ఉష్ణోగ్రత కావాల్సి ఉంటుంది. అయితే ఆ టిప్ సాయంతో ఆ సర్పాలను పెంచి పోషిస్తున్న వ్యక్తిని పట్టేశారు. ఆ ప్రాంతంలో విద్యుత్తు బిల్లు అధికంగా వస్తున్న వ్యక్తి ఇంటిపై నిఘా పెట్టి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అతని ఇంటికి వెళ్లిన అధికారులు షాక్ తిన్నారు. ఆ వ్యక్తి పేరు గువో. అతను అవివాహితుడు. ఒంటరిగా ఇంట్లో ఉంటున్న అతను.. సుమారు 309 పైథాన్ పాములను బ్రీడింగ్ చేశాడు. 2014లో నాలుగు పాములను తెచ్చిన అతను.. బ్రీడింగ్ చేస్తూ వాటిని ఆన్‌లైన్ ద్వారా అమ్ముతున్నాడు. గువోతో పాటు మరో ఇద్దర్నీ ఈ కేసులో అరెస్టు చేశారు. సుమారు 30 మిలియన్ల యువాన్ల ఖరీదైన 436 కొండచిలువ పాములను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. చైనా చట్టాల ప్రకారం ఒకవేళ నిషేధ సర్పాన్ని అమ్మినా, బ్రీడింగ్ చేసినా వారికి అయిదేళ్ల జైలుశిక్ష విధిస్తారు. రెస్క్యూ చేసిన పాములను స్థానిక జూకు తరలించారు.

# జమ్ముకశ్మీర్‌లోని పోలీస్‌స్టేషన్‌పై సైనికుల దాడి..

**40 మంది జవాన్‌లపై ఎఫ్‌ఐఆర్ నమోదు..!**



**న్యూఢిల్లీ జూన్ 25 జర్నలిస్టు డైరీ,** దేశాన్ని రక్షించే సైనికులకు, స్థానిక లా అండ్ ఆర్డర్ కాపాడే పోలీసులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. జమ్మూకశ్మీర్ లోని కిష్టవార్ జిల్లాలోగల అథోలి పోలీస్ స్టేషన్‌పై కర్రలు, రాడ్లతో ఆర్మీ సిబ్బంది దాడికి తెగబడ్డారనే ఆరోపణలపై ఒక కమాండింగ్ ఆఫీసర్, మేజర్ సహా ఏకంగా 40 మంది ఆర్మీ సిబ్బందిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం నేషనల్ లెవెల్లో హాట్ టాపిక్‌గా మారింది.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. 17 రాష్ట్రీయ రైఫిల్స్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎన్ అరుణ్ గాంధీ, మేజర్ వికాశ్ శర్మ, నయిబ్ సుబేదార్ శంకర్ గుర్కే సహా 40 మంది ఆర్మీ జవాన్లపై పోలీసులు కేసు ఫైల్ చేశారు. ప్రభుత్వ అధికారులపై దాడి చేయడం, పోలీస్ స్టేషన్ లోపలికి చొరబడి విధుల్లో ఉన్న సిబ్బందిని విచక్షణారహితంగా కొట్టడం వంటి తీవ్ర ఆరోపణలతో వీరిపై హత్యాయత్నం, పబ్లిక్ ప్రాపర్టీ ధ్వంసం చట్టాల కింద కఠినమైన లీగల్ సెక్షన్లు నమోదు చేశారు. కిష్టవార్ అసిస్టెంట్ రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ ఒక ఆర్మీ వాహనాన్ని లీగల్ రూల్స్ ప్రకారం సీజ్ చేయడమే ఈ గొడవకు అసలు కారణం. దీనిపై లోకల్ పోలీసులకు, ఆర్మీ వారికి మధ్య వాగ్వాదం జరగ్గా ఆర్మీ సిబ్బంది ముందస్తు ప్లాన్‌తో లాఠీలు, ఐరన్ రాడ్లు, సార్టింగ్ సర్వీస్ వెపన్స్‌తో స్టేషన్‌కు వచ్చి దాడి చేశారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ అటాక్‌లో డీఎస్పీ విజయ్ కుమార్ భగత్, ఎస్‌హెచ్‌వో అమృత్ కాటోచ్ సహా పలువురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. మేజర్ వికాశ్ శర్మ అత్యంత దురుసుగా ప్రవర్తిస్తూ ఎస్‌డీపీఓపైనే భౌతిక దాడికి పాల్పడ్డారని డీఎస్పీ విజయ్ కుమార్ వెల్లడించారు. ఈ ఘటన జాతీయ స్థాయిలో చర్చనీయాంశం కావడంతో రక్షణ శాఖ అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. ఈ ఘటనపై దర్యాప్తుకు ఆర్మీ పూర్తిస్థాయిలో సహకరిస్తుందని ప్రకటనలో రక్షణ శాఖ ప్రతినిధి స్పష్టంచేశారు. పోలీస్, మిలిటరీ సంయుక్త విచారణ అనంతరం తప్పు చేసిన వారిపై ఆర్మీ లీగల్ రూల్స్ ప్రకారం కఠినమైన చర్యలు ఉంటాయని ప్రకటించారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# 2029లో కాంగ్రెస్ గెలుపుకు భావజాల మార్పే ప్రత్యామ్నాయం

భారత రాజకీయాల్లో నేడు అత్యంత కీలకమైన ప్రశ్న ఏమిటంటే -- బీజేపీని ఓడించగల శక్తి ఏది? ఈ ప్రశ్నకు చాలామంది కూటములు, కుల సమీకరణాలు, ప్రాంతీయ పార్టీలు, ఎన్నికల వ్యూహాలు వంటి సమాధానాలు చెబుతున్నారు. కానీ గత పదేళ్ల రాజకీయ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే ఒక విషయం స్పష్టంగా కనిపిస్తుంది. బీజేపీని కేవలం ఎన్నికల గణితంతో ఓడించడం సాధ్యం కాదు. దానికి ఎదురుగా సమగ్ర రాజకీయ దృష్టి, ప్రత్యామ్నాయ ఆర్థిక విధానం, బలమైన సంస్థాగత నిర్మాణం, దేశ భవిష్యత్తుపై స్పష్టమైన కథనం అవసరం. 2014లో బీజేపీకి సుమారు 31 శాతం ఓట్లు లభించాయి. 2019లో అది 37.4 శాతానికి పెరిగింది. 2024లో కూడా దాదాపు 36.5 శాతం ఓట్లను సాధించింది. అయితే మరో కోణంలో చూస్తే దేశంలోని 60 శాతానికి పైగా ఓటర్లు ఇప్పటికీ బీజేపీకి ఓటు వేయడం లేదు. అంటే రాజకీయంగా ప్రత్యామ్నాయానికి స్థలం ఉంది. సమస్య ఏమిటంటే ఆ ప్రత్యామ్నాయాన్ని విశ్వసనీయంగా నిర్మించగల శక్తి ఇంకా పూర్తిగా ఎదగలేదు. 2024 లోక్‌సభ ఎన్నికలు ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇచ్చాయి. బీజేపీ స్వంతంగా మెజారిటీ సాధించలేకపోయింది. 240 సీట్ల వద్ద ఆగిపోయింది. ఉత్తరప్రదేశ్‌లో గణనీయమైన నష్టం చవిచూసింది. మహారాష్ట్రలో వెనుకబడింది. రైతు ఉద్యమాలు ప్రభావం చూపిన ప్రాంతాల్లో ఆశించిన ఫలితాలు రాలేదు. యువతలో నిరుద్యోగం, ధరల పెరుగుదల, మధ్యతరగతి ఆర్థిక ఒత్తిడి వంటి అంశాలు అధికార పార్టీకి హెచ్చరికగా మారాయి. అయితే ఈ పరిస్థితిని కాంగ్రెస్ పూర్తిగా ఎందుకు ఉపయోగించుకోలేకపోయింది? కారణం బీజేపీ బలం మాత్రమే కాదు. కాంగ్రెస్ బలహీనత కూడా. ప్రజలు ప్రభుత్వంపై అసంతృప్తిగా ఉండవచ్చు. కానీ వారు అధికారానికి ప్రత్యామ్నాయంగా ఎవరిని నమ్మాలో కూడా నిర్ణయించుకోవాలి. ప్రస్తుతం కాంగ్రెస్‌కు ఎదురవుతున్న అతిపెద్ద సవాలు ఇదే.

బీజేపీ బలాలను ముందుగా అర్థం చేసుకోవాలి. దేశవ్యాప్తంగా బూత్ స్థాయి వరకు విస్తరించిన కార్యకర్తల నెట్‌వర్క్ దానికి ఉంది. ఆరెస్సెస్, అనుబంధ సంస్థలు, సామాజిక మాధ్యమాల బలమైన వ్యవస్థ, భారీవనరులు, నిరంతర ప్రచార యంత్రాంగం దానికి తోడుగా ఉన్నాయి. హిందూత్వం, జాతీయ భద్రత, సంక్షేమ పథకాలు, జాతీయ గర్వం వంటి అంశాలను ఒకే రాజకీయ కథనంగా మలచగలిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యక్తిగత ప్రజాదరణ కూడా బీజేపీకి పెద్ద ఆస్తి. అయితే ప్రతి బలానికి ఒక పరిమితి ఉంటుంది. బీజేపీ బలహీనతలు కూడా తక్కువ కావు. దేశంలో నిరుద్యోగం ఇంకా ప్రధాన సమస్యగానే ఉంది. అనేక సర్వేల ప్రకారం యువ నిరుద్యోగం ఆందోళనకర స్థాయిలో ఉంది. వ్యవసాయ రంగం లాభదాయకంగా మారలేదు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ధరల పెరుగుదల మధ్యతరగతి, పేద వర్గాలపై ప్రభావం చూపుతోంది. సామాజిక ధ్రువీకరణపై కూడా ఒక వర్గంలో



ఆందోళనలు పెరుగుతున్నాయి. అధికార వ్యతిరేకత సహజంగానే పెరుగుతోంది.

ఈ బలహీనతలను రాజకీయ అవకాశాలుగా మార్చుకోవడం కాంగ్రెస్, ఇండియా కూటమి చేతుల్లో ఉంది. అయితే అందుకోసం మొదటగా "మోదీ వ్యతిరేకత" అనే పరిమిత రాజకీయాన్ని దాటాలి. ప్రజలకు "మేము అధికారంలోకి వస్తే ఏమి చేస్తాం?" అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి. ఇండియా కూటమి గెలవాలంటే ఐదు ప్రధాన అంశాలపై దృష్టి పెట్టాలి. మొదటిది ఉపాధి. దేశంలోని యువతకు ఉద్యోగాలే ప్రధాన సమస్య. ప్రతి సంవత్సరం లక్షలాది మంది డిగ్రీలు పూర్తి చేసి బయటకు వస్తున్నారు. కానీ స్థిరమైన ఉపాధి అవకాశాలు పెరగడం లేదు. ఉద్యోగ హామీ, తయారీ రంగ విస్తరణ, స్టార్టప్‌ల ప్రోత్సాహం, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై స్పష్టమైన జాతీయ ప్రణాళికను ప్రకటించాలి. రెండవది ఆర్థిక అసమానత. దేశ సంపద కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమవుతోందనే భావన పెరుగుతోంది. ఈ నేపథ్యంలో మధ్యతరగతి, చిన్న వ్యాపారులు, రైతులు, కార్మిక వర్గాల కోసం ప్రత్యేక విధానాలను రూపొందించాలి. కేవలం సంక్షేమం కాకుండా ఆదాయ వృద్ధి, ఉత్పాదకత పెంపు, స్థానిక పరిశ్రమల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మూడవది సంస్థాగత నిర్మాణం. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల మధ్యకు వెళ్లే పార్టీలు విజయాన్ని సాధించలేవు. ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో, ప్రతి విశ్వవిద్యాలయంలో, ప్రతి సామాజిక వర్గంలో కాంగ్రెస్ తన ఉనికిని పెంచుకోవాలి. ప్రస్తుతం బీజేపీకి ఉన్న సంస్థాగత ఆధిక్యాన్ని తగ్గించడానికి ఇది తప్పనిసరి. నాలుగవది మహిళలు, యువత. 2024 ఎన్నికల్లో మహిళా ఓటర్లు కీలక పాత్ర పోషించారు. యువ ఓటర్ల సంఖ్య కూడా వేగంగా పెరుగుతోంది. ఈ రెండు వర్గాలను రాజకీయంగా ఆకర్షించగలిగిన పార్టీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. మహిళల భద్రత, ఉపాధి, ఆరోగ్యం, స్వయం సహాయక సంఘాల బలోపేతం వంటి అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు అవసరం. ఐదవది భావజాల స్పష్టత. కాంగ్రెస్ తరచుగా ప్రతిస్పందనాత్మక రాజకీయాల్లో ఇరుక్కుపోతున్నది. బీజేపీ ఒక అంశాన్ని ముందుకు తెస్తే దానికి సమాధానం చెప్పడానికే పరిమితమవుతోంది. కానీ విజయవంతమైన రాజకీయ పార్టీలు తమ అజెండాను తామే నిర్ణయిస్తాయి. రాజ్యాంగ విలువలు, సమాఖ్య వ్యవస్థ, సామాజిక న్యాయం, శాస్త్రీయ దృక్పథం, సమాన అవకాశాలు, ఆర్థిక పురోగతి వంటి అంశాల చుట్టూ కొత్త రాజకీయ కథనాన్ని నిర్మించాలి. రాహుల్ గాంధీ విషయంలో కూడా కొన్ని మార్పులు అవసరం. ఆయన పాదయాత్రల ద్వారా ప్రజలతో అనుబంధం పెంచుకున్నారు. ఇది ఆయనకు రాజకీయంగా లాభం చేకూర్చింది. అయితే ప్రజా నాయకుడిగా కనిపించడం మాత్రమే సరిపోదు. ప్రత్యామ్నాయ ప్రధానమంత్రి అభ్యర్థిగా దేశం ఆయనను చూడాలంటే పరిపాలనా సామర్థ్యం, ఆర్థిక దృష్టి, విదేశాంగ అవగాహన, జాతీయ భద్రత అంశాలపై మరింత స్పష్టత చూపాలి. కేవలం విమర్శలతో కాకుండా పరిష్కారాలతో ముందుకు రావాలి. అలాగే కాంగ్రెస్‌లో కొత్త నాయకత్వాన్ని ఎదగనివ్వాలి. కుటుంబ ఆధారిత పార్టీ అనే విమర్శను అధిగమించాలంటే యువ నాయకులకు, ప్రాంతీయ నాయకులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. రాష్ట్రాల వారీగా బలమైన నాయకత్వాన్ని నిర్మించాలి. కర్ణాటకలో కనిపించిన నమూనాను ఇతర రాష్ట్రాల్లోనూ అమలు చేయాలి.

ప్రాంతీయ పార్టీలతో సంబంధాల విషయంలో కూడా కాంగ్రెస్ కొత్త విధానాన్ని అవలంబించాలి. ఆధిపత్య ధోరణి కాకుండా భాగస్వామ్య రాజకీయాలు అవసరం. భారతదేశం వైవిధ్యభరిత దేశం. ప్రతి ప్రాంతానికి ప్రత్యేక రాజకీయ, సామాజిక, ఆర్థిక అవసరాలు ఉంటాయి. వాటిని గౌరవించే సమాఖ్య రాజకీయ సంస్కృతి ఇండియా కూటమికి బలం అవుతుంది.

భారత రాజకీయాల భవిష్యత్తు కేవలం మోదీ వర్సెస్ రాహుల్ పోటీ కాదు. అది రెండు రాజకీయ దృష్టికోణాల మధ్య పోటీ. బీజేపీ తన కథనాన్ని నిర్మించుకుంది. ఇప్పుడు కాంగ్రెస్, ఇండియా కూటమి దేశ భవిష్యత్తుపై మరింత శక్తివంతమైన కథనాన్ని నిర్మించగలిగితేనే 2029లో నిజమైన సవాలు విసరగలదు. ప్రత్యర్థి బలహీనత కోసం ఎదురు చూడడం కాదు; ప్రజల ఆశయాలకు ప్రతినిధిగా మారడం ద్వారా మాత్రమే విజయం సాధ్యమవుతుంది. చరిత్ర చెబుతున్న గొప్ప పాఠం ఇదే. ఏ పార్టీ శాశ్వత విజేత కాదు. ఏ పార్టీ శాశ్వత పరాజితురాలు కూడా కాదు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నవారే చివరకు అధికారాన్ని గెలుస్తారు. బీజేపీని ఓడించగల శక్తి కేవలం కూటమి కాదు, కేవలం నాయకత్వం కాదు, కేవలం ఎన్నికల వ్యూహం కాదు. ప్రజలకు ఆశను, దిశను, ప్రత్యామ్నాయ భవిష్యత్తును చూపగల భావజాలమే అసలు శక్తి.

**డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.**
ramkishore.1504@gmail.com

---

# యువత భవిష్యత్తును చిదిమేస్తున్న మాదకద్రవ్యాలు

**- దౌల్తాబాద్ పోలీస్ ల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన**

**జర్నలిస్ట్ డైరీ కొడంగల్ జూన్ 25:-**
వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలో ఎస్సై వేణుకుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం -- 2026 సందర్భంగా వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ గట్టి కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న "డ్రగ్స్ అవేర్‌నెస్ వీక్"(మాదకద్రవ్యాల వ్యతిరేక చైతన్య వారం) కార్యక్రమాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి డ్రగ్స్ నిర్మూలనపై ఒక భారీ అవగాహన ర్యాలీని అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ?రహదారులపై మార్మోగిన నినాదాలు దౌల్తాబాద్ ఎస్సై కే. వేణు కుమార్ నేతృత్వంలో ప్రారంభమైన ఈ ర్యాలీలో వందలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. "డ్రగ్స్ వద్దు--జీవితమే ముద్దు", "మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం--భవిష్యత్తును కాపాడుకుందాం" అంటూ విద్యార్థులు చేసిన నినాదాలతో దౌల్తాబాద్ పురవీధులు మార్మోగాయి. యువతను పట్టి పీడిస్తున్న ఈ మహమ్మారిపై ప్రజల్లో చైతన్యం తెచ్చేలా ప్లకార్డులు చేతబూని ప్రదర్శన





నిర్వహించారు.

**మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి**
ఎస్సై కే వేణు కుమార్
ఈ సందర్భంగా దౌల్తాబాద్ ఎస్సై కే వేణు కుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ?"క్షణికానందం కోసం మాదక ద్రవ్యాల (డ్రగ్స్) బారిన పడుతున్న ఎంతోమంది యువకులు విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుతో పాటు సర్వాన్ని కోల్పోతున్నారు అన్నారు. డ్రగ్స్ మహమ్మారి ఒక్కరిని ఆవహిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడుతుంది. విద్యార్థి దశ నుంచే వీటికి దూరంగా ఉంటూ కేవలం చదువు కెరీర్‌పైనే దృష్టి పెట్టాలి. అని ఆయన పిలుపునిచ్చారు. ర్యాలీ అనంతరం విద్యార్థులందరితో కలిసి "డ్రగ్స్ రహిత సమాజం" కోసం కలిసికట్టుగా పనిచేస్తామని తాము ఎట్టిపరిస్థితుల్లోనూ వ్యసనాలకు బానిసలం కాబోమని ఘనంగా మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ప్రతిభ చాటిన విద్యార్థులు -- క్రీడలు వ్యాసరచన పోటీలు విద్యార్థుల్లో అవగాహనను మరింత పెంపొందించేందుకు దౌల్తాబాద్ పోలీస్ శాఖ వినూత్నంగా పోటీలను నిర్వహించింది. డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు అలాగే వారి శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం విజేతలకు ఎస్సై వేణు కుమార్ చేతుల మీదుగా బహుమతులు ప్రశంసా పత్రాలను అందజేశారు. ?ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రధానోపాధ్యాయులు అధ్యాపక బృందం పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో చైతన్యం నింపేందుకు పోలీసులు తీసుకుంటున్న ఈ చొరవపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

---

# యువత స్వయం ఉపాధి రంగాల్లో ముందుండలి

**-ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**
**-మెడ్ క్యూ ఫార్మా మెడికల్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ**
**-జంగిలి ప్రవీణ్ ను అభినందించిన పలువురు నాయకులు**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 25 (జర్నలిస్ట్ డైరీ) :**
యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ సమయం వృథా చేయకుండా, యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం ద్వారా సొంత కాళ్లపై నిలబడటమే కాక ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి అని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడ్ క్యూ ఫార్మాస్ మెడికల్ షాప్ మరియు జనరల్ స్టోర్ ను ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఔషధాలు, ఆరోగ్య సంబంధిత సేవలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని అన్నారు. మెడ్ క్యూ ఫార్మాస్ ప్రారంభం ద్వారా చేగూర్ గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు చేరువ అవుతాయని తెలిపారు. అలాగే మెడికల్ షాప్ ను ఏర్పాట్ చేసిన నర్సప్పగూడ గ్రామానికి చెందిన జంగిలి ప్రవీణ్ ను శాలువ తో పలువురు నాయకు అభినందించారు. ఈ క్రమంలో పాల్గొన్న వారిలో మాజీ సింగిల్ విండో చైర్మన్ విట్టల్ శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ వెంకట్ రాజ్ గౌడ్, నందిగామ టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బంటారం సుదర్శన్ గౌడ్, ఉప సర్పంచ్ అప్పల సిద్దయ్య, వార్డు సభ్యుల పబ్బే శేఖర్, గుండాల శ్రీనివాస్, నర్సప్పగూడ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగల్ కుమార్, ఎస్ శేఖర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు టి రవి, వెంకమ్మగూడ బండ మల్లేష్, ఎన్ జంగయ్య, పెట్రోల్ బంక్ రమేష్, గోస్తి రవి,వడ్డె శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ జోన్‌లో భారీ గుంతను పూడ్చిన జాయింట్ యాక్షన్ కమిటీ జనరల్ సెక్రటరీ గండ్ర కమలాకర్ పటేల్

**నాగారం, జూన్ 25:-(జర్నలిస్ట్ డైరీ)**



నాగారం ప్రాంతంలోని స్కూల్ జోన్ పరిధిలో ఉన్న భారీ గుంత కారణంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజు ప్రమాదాలకు కారణమవుతున్న ఈ గుంతను గమనించిన జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) జనరల్ సెక్రటరీ గండ్ర కమలాకర్ పటేల్ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్వయంగా ముందుకొచ్చి గుంతను పూడ్చడం జరిగింది. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదే అని, కానీ స్పందన లేకపోవడంతో, ముఖ్యంగా స్కూల్ పిల్లల భద్రత కోసం సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థుల భద్రత కోసం, ప్రమాదాల నివారణ కోసం, సురక్షితమైన రహదారుల కోసం ఆయన చేసిన ఈ చర్య ప్రజా సేవ పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనం. ప్రశ్నించడం మాత్రమే కాదు, అవసరమైతే చేతల్లో పని చేసి ప్రజలకు అండగా నిలవడమే నిజమైన ప్రజా సేవ అని నిరూపించాడు. నాగారం ప్రాంతంలోని దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను జాయింట్ యాక్షన్ కమిటీ ఈ సందర్భంగా డిమాండ్ చేస్తుందని అన్నారు. ప్రజల కోసం, ప్రజల భద్రత కోసం, జాయింట్ యాక్షన్ కమిటీ పిల్లల ప్రాణాల కంటే విలువైనది ఏదీ లేదని అందుకే ప్రమాదం జరగకముందే గుంతను పూడ్చడం జరిగిందని తెలిపారు.

# చీర్యాలలో సర్ పత్రాలు పంపిణీ చేసిన బిఎల్ఓలు....




**నాగారం, జూన్ 25:-(జర్నలిస్ట్ డైరీ)**
చీర్యాల గ్రామంలో ఓటర్ల పరిశీలనలో భాగంగా జూన్ 25 నుంచి జూలై 24 వరకు జరిగే ప్రక్రియ గురువారం ప్రారంభం అయ్యింది. సర్ ప్రక్రియ గురించి ప్రతి ఓటర్లకి ఎన్నుమరేషన్ ఫామ్స్ అందజేసారు. 2022 నుండి ఓటు వేసిన వారికి ప్రూఫ్ లేకుండా ఎన్నుమరేషన్ ఫామ్ ని ఫిల్ చేసి ఇవ్వాలని, 2004 నుండి ఓటు వేసిన వారి తల్లిదండ్రులది మరియు ఓటు వేసిన వ్యక్తి ప్రూఫ్ ఇవ్వాలని ఓటర్ల కు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

# అమరు వీరుల స్తూపం ఏర్పాటుపై తొలి,మలి దశ ఉద్యమకారుల ప్రశంసలు

**-తెలంగాణ అమర వీరుల స్థూపాన్ని పరిశీలించిన ఉద్యమకారులు**

**-పక్కనే ధ్వంసమైన తెలుగు తల్లి విగ్రహం స్థానంలో “తెలంగాణ తల్లి”ని ఏర్పాటు చేయండి**

**-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు “తొలి మలిదశ “ ఉద్యమకారుల వినతి**





**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 25 (జర్నలిస్ట్ డైరీ) :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తమ ప్రాణాలర్పించిన వీరులకు వందనం.. అమరుల త్యాగాలను గుర్తించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అభివందనం అంటూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారులు ప్రశంసలు కురిపించారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆర్థిక సహకారం చొరవతో ఏర్పాటు చేస్తున్న తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని స్థానిక తెలంగాణ ఉద్యమకారులు సందర్శించారు. స్థూపం నిర్మాణ పనులపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మాణం అవుతున్న అమరుల స్థూపాన్ని తొలిదశ ఉద్యమకారులు నాగిళ్ళ గోపాల్ గుప్తా, యాదవా చారి, అదేవిధంగా మలిదశ ఉద్యమకారులు పి. వెంకట్రాంరెడ్డి, పినపాక ప్రభాకర్, జర్నలిస్ట్ ఖాజా పాషా కెపి, టీజీ శ్రీనివాస్, కౌన్సిలర్ దిలీప్ కుమార్, బిజెపి నేత వంశీ కృష్ణ, కాంగ్రెస్ నేత జాంగారి రవి, మాదసి కురువ సంఘం అధ్యక్షులు సింధం విటలయ్య, జర్నలిస్ట్ రాఘవేందర్ గౌడ్ తదితరులు ఎమ్మెల్యే శంకర్ సహకారంతో నిర్మిస్తున్న అమరవీరుల స్థూపాన్ని పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు.

**నిజమైన ఉద్యమకారులను గుర్తించండి - నాగిళ్ల గోపాల్ గుప్తా**

షాద్ నగర్ లో తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని నిర్మిస్తున్న స్థానిక ఎమ్మెల్యే పీర్లపల్లి శంకర్ సేవలు ప్రశంసనీయమని ఎంతో గొప్ప ఆలోచనతో చరిత్ర మరచిపోని గొప్ప పనిని చేపట్టారని తొలి దశ తెలంగాణ ఉద్యమకారులు నాగిళ్ల గోపాల్ గుప్తా కొనియాడారు. ఆనాడు ఉద్యమంలో అనేక వెయ్య ప్రయాసలకు కూర్చిన సంఘటనలను ఆయన కళ్ళకు కట్టినట్లు మీడియాకు వివరించారు. జలు జీవితం అనుభవించిన తీరు ఆర్థిక నష్టం త్రైత అంశాలను ఆయన వివరించారు. ఆనాటి నుండి నీటి వరకు జరిగిన తెలంగాణ ఉద్యమంలో అసలైన వారిని పక్కకు తప్పించి కొందరు తామే అసలైన తెలంగాణ ఉద్యమకారులుగా చలామణి అవుతుండడం బాధాకరమని నాగిళ్ళ గోపాల్ గుప్త ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిజమైన ఉద్యమకారులను గుర్తించి పార్టీలకు రాజకీయాలకు అతీతంగా అందరికీ గుర్తింపు ఇవ్వాలని ఆయన సూచించారు.

**ఎమ్మెల్యే శంకర్ అభినందనీయుడు - యాదవా చారి**

తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని రాష్ట్రం ఏర్పడిన 12 ఏళ్ల తర్వాత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఆయన ఆలోచనతో ఏర్పాటు చేయడం అభినందనీయమని తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు యాదవా చారి ప్రశంసించారు. ఎంతో గొప్ప ఆశయంతో నిర్మించిన అమరవీరుల స్తూపం ఉద్యమకారుల గుండెల్లో పెట్టుకుంటామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆర్థికంగా ముందుకు వచ్చి మంచి ఆలోచనతో స్థూపాన్ని ఏర్పాటు చేస్తుండడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం నిజమైన ఉద్యమకారులను గుర్తించాలని ఆయన కోరారు.

**కొత్త సంఘాలు పుట్టుకొస్తున్నాయి - ఉద్యమకారుడు పినపాక ప్రభాకర్**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు పింఛన్లు ఇతర సౌకర్యాలు కల్పిస్తామని చెప్పడంతో తెలంగాణ ఉద్యమకారుల పేరిట కొత్త సంఘాలు పుట్టుక రావడం శోచనీయమని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మలిదశ ఉద్యమకారుడు పినపాక ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శంకర్ ఏర్పాటుచేసిన అమరవీరుల స్తూపాన్ని ఆయన సందర్శించి ఆనందం వ్యక్తం చేశారు. ఎవరి వల్ల కానీ ఒక మంచి పని ఎమ్మెల్యే శంకర్ వల్ల జరిగిందని ఇది ఉద్యమకారులకే గర్వకారణం అని అన్నారు. మంచి చేస్తే మంచి అని చెడు చేస్తే ప్రశ్నించాలని తమ అభిమతం అని ఎమ్మెల్యే చేస్తున్న ఈ పనికి ఉద్యమకారులంతా రుణపడి ఉంటామని అన్నారు. అదే సమయంలో షాద్ నగర్ లో ఉద్యమకారుల విషయంలో ఏం జరుగుతుందో ఎమ్మెల్యే గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎవరు పనిచేశారు ఎవరు పనిచేయలేదు ఎవరి ప్రస్థానం ఏమిటో గ్రహించాలని అన్నారు. ఉద్యమాలు ఎవరు చేశారో ఎవరు చేయలేదు అనే సందిగ్ధం కూడా ఇక్కడ ఏర్పడిందని అన్నారు. తెలంగాణ ఉద్యమ రోజుల్లో కోట్లాదిమంది ఉద్యమాలు చేశారని అయితే ఇందులో ముఖ్య భూమిక పోషించిన వారు ఎవరు ఎంతమంది వారి ప్రాముఖ్యత ఏమిటో గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు తల్లి విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లిని ఎమ్మెల్యే ఏర్పాటు చేయాలని వారు కోరారు.

**ఉద్యమకారులే ప్రజాప్రతినిధులు అయినా ఫలితం లేదు - పి వెంకటరాంరెడ్డి**

షాద్ నగర్ లో ఉద్యమకారులే ఎమ్మెల్యే అయిన ఇక్కడ స్థానిక ఉద్యమకారులకు ఎలాంటి ఫలితం లేదని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి వెంకట్రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని ఎమ్మెల్యే శంకర్ ఎంతో చొరవతో ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రతి తెలంగాణ ఉద్యమకారుడు దీనికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక ఉద్యమకారులే ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలు అయినప్పటికీ ఉద్యమకారులను పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. షాద్ నగర్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే అయ్యాక మొదట ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని పునర్నిర్మాణం చేపట్టి అందంగా తీర్చిదిద్దారని, ఆ తర్వాత తన సొంత ఖర్చులతోనే మరోసారి ఉద్యమకారుల మనోభావాలను అర్థం చేసుకొని అమరుల స్తూపాన్ని ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని వెంకటరామిరెడ్డి తెలిపారు.

**ఎమ్మెల్యే కృషి అభినందనీయం - ఉద్యమకారుడు కౌన్సిలర్ దిలీప్**

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి అనిర్వచనీయమని తెలంగాణ ఉద్యమకారుల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధి ఎంతో గొప్పదని తెలంగాణ ఉద్యమకారులు స్థానిక కౌన్సిలర్ కళ్యాణ్ కార్ దిలీప్ స్పష్టం చేశారు. అమరుల స్థూపాన్ని చూసి ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉద్యమకారులను నిజమైన వారిని గుర్తించి వారికి ప్రభుత్వం తరఫున సహకారం అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై తమకు నమ్మకం ఉందని ఉద్యమకారులకు ఆయన అండగా భరోసాగా ఉంటారన్న ధీమా వ్యక్తం చేశారు. మలిదశ ఉద్యమకారులు తమకు ఉద్యమ బాట చూపిస్తే మలిదశ ఉద్యమకారులు ఎంతో ఆందోళనలు చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని ఇది చరిత్ర ఎన్నటికీ మర్చిపోదని ఆయన కొనియాడారు.

**ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను స్వాగతిస్తున్నాం - టీజీ శ్రీనివాస్**

గత రెండు సంవత్సరాలుగా ఉద్యమకారులను గుర్తించే ప్రక్రియను చేపట్టిన ప్రభుత్వ ప్రయత్నాన్ని ఉద్యమకారుడు స్వాగతిస్తున్నారని ఉద్యమ నేత టీజే శ్రీనివాస్ తెలిపారు. షాద్ నగర్ లో తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే శంకర్ ముందుకు రావడం నిజంగా అభినందనీయమని పేర్కొన్నారు.

**నిజమైన ఉద్యమకారులను గుర్తించండి - బిజెపి నేత వంశీకృష్ణ**

షాద్ నగర్ లో నిజమైన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి వారికి పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందని బిజెపి యువ నాయకుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. రాజకీయాల్లో కతీతంగా ఎమ్మెల్యే శంకర్ అమరవీరుల స్థూపాన్ని నిర్మించి తన ఔన్నత్యాన్ని చాటారని వంశీకృష్ణ అన్నారు. ఉద్యమకారుల తరపున ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా ఎమ్మెల్యే శంకర్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారు విజ్ఞప్తి చేశారు.

**తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయండి..**

అమరుల స్తూపం పక్కనే ధ్వంసమైన తెలుగు తల్లి విగ్రహం స్థానంలో వెంటనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు తొలిదశ మలిదశ ఉద్యమకారులు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమకారుల మనోభావాలను ఎంతో చక్కగా అర్థం చేసుకుని ఆకలింపు చేసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరో అడుగు ముందుకు వేసి పక్కనే ఉన్న ధ్వంసమైన విగ్రహం స్థానంలో వెంటనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఉద్యమకారులు భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక పై సమావేశం అయ్యారు. త్వరలోనే అసలైన ఉద్యమకారులతో చర్చించి సరికొత్త నిర్ణయంతో ముందుకు వస్తామని వారు ప్రకటించారు.

## నాగారం,రాంపల్లి ఆల్ కాలనీల సమస్యలు పరిష్కారించాలి...

**- ఎమ్మెల్యే మల్లారెడ్డికి వినతిపత్రం అందజేసిన ఆల్ కాలనీల ప్రతినిధులు...**



**నాగారం, జూన్ 25:-(జర్నలిస్ట్ డైరీ)**

నాగారం, రాంపల్లి ‘ఆల్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్’ ప్రతినిధులు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని గురువారం కలిసి నాగారం మరియు రాంపల్లి కాలనీలకు సంబంధించిన వివిధ పెండింగ్ ప్రజా సమస్యలపై చర్చించారు.

మా సమస్యలను ఎమ్మెల్యే ఓపికగా విన్నారు. నాగారం మరియు రాంపల్లికి సంబంధించిన పెండింగ్ సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మా ప్రాంత అభివృద్ధి మరియు సంక్షేమం పట్ల మల్లారెడ్డి చూపిస్తున్న మద్దతు, ప్రోత్సాహం మరియు సానుకూల హామీకి మేము హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. సమస్యలు పరిష్కారమయ్యే వరకు అసోసియేషన్ వాటిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని,మేము గమనిస్తున్నాం మని, మేము వింటున్నామని, ప్రతి కాలనీ కోసం మేము ఇక్కడ ఉన్నామని కాలనీల ప్రతినిధులు పేర్కొన్నారు. మెరుగైన నాగారం మరియు రాంపల్లి కోసం అందరం కలిసి పనిచేస్తమని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.నాగారం, రాంపల్లి ఆల్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు
మాజేటి వేణుగోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్
సి హెచ్. సాయినాథ్ గౌడ్, ఉపాధ్యక్షుడు
సి హెచ్. దేవి వర ప్రసాద రావు, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రాజు, కోశాధికారి టి. రామ్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ భాస్కర్, కమిటీ సభ్యులు రామకృష్ణ, శ్రీనివాస్,హనుమంత రావు,రాఘవ రావు తదితరులు పాల్గొన్నారు.

## రూ.3.12 కోట్లతో మూడు షెడ్ల నిర్మాణం

**-షాద్ నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్”**

**-వ్యవసాయ మార్కెట్ యార్డులో షెడ్లకు శంకుస్థాపన**

**-గత పాలకులు మార్కెట్ యార్డ్ నిధులను తరలించకుపోయారు**

**-ఈ ప్రాంత నిధులు తిరిగి ఇవ్వకుండా జీవో తెచ్చారు**

**-పంటల కొనుగోలుపై అవగాహన లేని సన్నాసుల విమర్శలు పట్టించుకోం**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 25 (జర్నలిస్ట్ డైరీ):** మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ తదితర పాలకమండలి సభ్యుల హాజరు షాద్ నగర్ నియోజకవర్గంలో రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి తమ ముఖ్య లక్ష్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ. 3.12 కోట్లతో మూడు రైతు ప్రయోజన షెడ్లను నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అందరూ హాజరయ్యారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు సీనియర్ నాయకులు రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.శంకుస్థాపన పూజాది కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడారు. మూడు కోట్ల 12 లక్షల రూపాయలతో మూడు షెడ్లను ప్రజల ప్రయోజనార్థం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. గత పాలకులు ఇంత పెద్ద మార్కెట్ యార్డును అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేశారని పైగా కోట్లాది రూపాయలను ఈ మార్కెట్ నుండి సిద్దిపేటకు తరలించారని ఆందోళన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డును అభివృద్ధి చేయలేని చేతకాని దద్దమ్మలు ఈ పని చేశారని అసెంబ్లీలో ఈ విషయంపై ప్రస్తావిస్తే మళ్లీ తిరిగి ఇవ్వకుండా జీవో ప్రకారం తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రాంత నిధులను ఇతర ప్రాంతానికి తరలిస్తుంటే పట్టించుకోని పాలకులను ఏమనాలని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఇక పంటల కొనుగోలుపై అవగాహన లేని రాజకీయ సన్నాసులు కొందరు ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేయడం వారి అవివేకానికి నిదర్శనం అని ఎమ్మెల్యే అన్నారు. ఇటీవల మార్కెట్ యార్డులో రాజకీయ ప్రయోజనాల కోసం కట్టుకథలు కల్పించి ప్రచారం చేసుకున్నారని అన్నారు. పంట ధరను నిర్ణయించేది కేంద్ర ప్రభుత్వం అని కొనుగోలు చేసేది కేంద్ర ప్రభుత్వం అని కేవలం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణ చేస్తుందని ఈ మాత్రం ఇంకిత జ్ఞానం లేకుండా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు.

**మార్కెట్ అభివృద్ధికి కృషి - మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి**

షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతు ప్రయోజన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు కోట్ల 12 లక్షలతో మూడు షెడ్లను మూడు నెలల కాలంలో నిర్మించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మరో 32 లక్షలతో సిసి రోడ్లు కూడా త్వరలో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో చర్యలు చేపడతామని వారు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో రైతులకు ఎలాంటి కష్టాలు ఎదురు కాకుండా పూర్తిస్థాయిలో చర్యలు చేపడతామని సులోచన కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ వెంకట్ రెడ్డి, డిఈఈ విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్,మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణ రెడ్డి వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, 5వార్డు కౌన్సిలర్ శిరీష అనిల్ కుమార్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, భరత్ లోహోటీ ,నవీన్,రవి నాయక్, బాలశివరెడ్డి, పి నర్సింలు, వెంకట నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, కక్కునూరు సందీప్, సురేష్ గౌడ్,కమిషన్ ఏజెంట్లు ప్రకాష్ గుప్తా, వెంకట సాయిశ్వర్ రెడ్డి, పందెం చిన్నారెడ్డి, కొత్రరాజు, మల్లప్ప, పెంద్యాల జగదీశ్వర్, గుడుపల్లి తీనాథ్, పెంటయ్య, వెంకటేష్ గుప్తా, సంజీవయ్య, సందీప్ గుప్తా, నేతలు బాలరాజ్ గౌడ్, రాయికల్ శ్రీనివాస్ కుమారస్వామి గౌడ్, చంద్రశేఖర్ శేఖర్ రెడ్డి ,రమేష్, రఘు నాయక్,ఇబ్రహీం, మహమూద్, భాస్కర్ గౌడ్, దామోదర్ రెడ్డి, కొమ్ము కృష్ణ,శ్రీధర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సురేష్ రెడ్డి,గంగ మౌని సత్తయ్య అన్వర్, తుపాకుల శేఖర్, మహేందర్, సీతారాం సుదర్శన్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా అత్యంత కీలకం

**-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**-ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ఎమ్మెల్యే శంకర్ శ్రేణులకు దిశానిర్దేశం**

**-ఎస్ఐఆర్ విజయవంతానికి మండలాల వారీగా కాంగ్రెస్ ఇన్‌చార్జీల నియామకం**

**-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో నూతన కమిటీ ప్రకటన**



రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 25 (జర్నలిస్ట్ డైరీ)
ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు మండలాల వారీగా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌లను నియమిస్తూ నూతన కమిటీని ప్రకటించారు.సమగ్ర ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభమైన నేపథ్యంలో, షాద్‌నగర్ నియోజకవర్గంలోని ప్రతి అర్హత కలిగిన ఓటరికి ఈ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించి, అవసరమైన సహకారం అందించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీకి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొన్న ఆయన, మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మరింత బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు. కొందరు నాయకులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, కార్యక్రమం పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించే కార్యక్రమాల నిర్వహణలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్ కంటే మెరుగ్గా పనిచేసిందని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా అత్యంత కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మండలాలు, పట్టణాల వారీగా ఎస్ఐఆర్ కార్యక్రమ పర్యవేక్షణ కోసం క్రింది ఇన్‌చార్జ్‌లను నియమించారు.

**నూతన ఎస్ఐఆర్ ఇన్‌చార్జ్‌ల కమిటీ**

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) కోసం షాద్ నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాలకు రెండు మున్సిపాలిటీలకు కమిటీలను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించారు. కొత్తూరు మండలానికి వీరేశం, చెంది తిరుపతిరెడ్డి, చిట్టెం దామోదర్ రెడ్డి, నందిగామ మండలం కోసం శ్రీను నాయక్, కృష్ణారెడ్డి, కేశంపేట మండలానికి ఇబ్రహీం, శ్రీకాంత్ రెడ్డి, ఫరూక్ నగర్ మండలం జితేందర్ రెడ్డి, కరుణాకర్, జంగ నరసింహులు, కొందుర్గు మండలానికి మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, చలివేంద్రం పల్లి రాజు, జిల్లెడ చౌదరి గూడెం మండలానికి చాలా మాజీ జెడ్పిటిసి తండ్ర విశాలా శ్రావణ్ రెడ్డి, మాజీ ఎంపిపి శివ శంకర్ గౌడ్, షాద్ నగర్ మున్సిపాలిటీకి సిద్ధార్థ, శివారెడ్డి, విశాల శ్రవణ్ రెడ్డి, సురేష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శివ, భాస్కర్, అన్వర్, అంబటి ప్రభాకర్, జంగారి రవి, కొత్తూరు మున్సిపాలిటీకి వెంకటరామిరెడ్డి, నర్సప్పగూడ కృష్ణ, శివశంకర్ గౌడ్, కంసాన్పల్లి తుపాకుల శేఖర్ తదితరులను నియమించారు. నియమితులైన ఇన్‌చార్జీలు ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన ప్రతి ఓటరు వివరాలు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# 9వ వార్డులో ఇంటింటి ఓటరు నమోదు కార్యక్రమం

**ప్రజలంతా స్వచంద తమ ఓటును నమోదు చేసుకోవాలి**
**కౌన్సిలర్ అశోక్ కుమార్ ప్యాటలి**



రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 25 (జర్నలిస్ట్ డైరీ) :
షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 9 వ వార్డులో ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేసేందుకు ఇంటింటి ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కౌన్సిలర్ అశోక్ ప్యాట తెలిపారు. కాలనీ ప్రాంతాల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటింటికి వచ్చే బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) మరియు ఎన్నికల సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఓటర్లు తమ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు లేదా ఇతర అవసరమైన గుర్తింపు పత్రాలను సిద్ధంగా ఉంచుకుని నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఎల్వో రాజ్ కుమార్, ఆంజనేయులు, బీజేపీ నాయకులు ఇసునాతి శ్రీనివాస్, అల్లం అనిల్ కుమార్, మల్చలం రాము, చందు, చంద్రశేఖర్, ప్రదీప్, సునీల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు..

# ఇంటి నుంచి వెళ్లి మహిళ అదృశ్యం



జర్నలిస్టు డైరీ, నాగోలు,
ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ మహిళ కనిపించకుండా పోయిన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం.. తట్టి అన్నారం జి.వి.ఆర్. కాలనీకి చెందిన మహమ్మద్ షరీఫ్ ఖాన్ షా తన భార్య షరీఫ్ మిరాజ్ అలియాస్ మెహర్నిషా (49) కనిపించడం లేదని ఫిర్యాదు చేశాడు.ఈ నెల 16న మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లిన ఆమె తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. బంధువులు, స్నేహితులు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మహిళ ఆచూకీ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ తెలిపారు. ఆమె గురించి సమాచారం తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్ లేదా నాగోల్ పోలీస్ స్టేషన్ ఫోన్ నంబర్ 8712662751కు సమాచారం అందించాలని కోరారు.

# షాద్ నగర్‌లో మిస్సింగ్ కేసు మిస్టరీ వీడింది..

**-మిస్సింగ్ కేసు నుంచి మర్డర్ మిస్టరీగా మారిన హసన్ ఘటన**

**-పొదల్లో యువకుడి మృతదేహం లభ్యం**

**-వడ్ల వ్యాపార లావాదేవీల వివాదమే ౧%**

**-ఇద్దరు స్నేహితులపై అనుమానాలు**

**-హసన్ హత్య కేసులో ఇద్దరు స్నేహితుల కోసం ప్రత్యేక బృందాల గాలింపు**

**-చివరిసారిగా షేర్ చేసిన లొకేషన్‌లోనే మృతదేహం గుర్తింపు**






రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 25 (,జర్నలిస్ట్ డైరీ) :
నాగర్‌కర్నూల్ జిల్లా మంగనూరు గ్రామానికి చెందిన ఎం.డి. హసన్ (36) అదృశ్యమైన కేసు విషాదాంతమైంది. మూడు రోజులుగా కనిపించకుండా పోయిన హసన్ మృతదేహం గురువారం కాశిరెడ్డిగూడ శివారులోని ట్రూ ల్యాండ్ మార్క్ వెంచర్‌లో పొదల మధ్య లభ్యమైంది.
హసన్ కనిపించకుండా పోయినట్లు అతని సోదరుడు ఎం.డి. హాజీ ఈ నెల 23న షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదు ప్రకారం, జూన్ 22న హసన్ తన స్నేహితులు పనుగంటి అరవింద్, వీరకారి శివాజీలతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లాడు. అదే రోజు సాయంత్రం తన భార్యతో చివరిసారిగా ఫోన్‌లో మాట్లాడి షాద్‌నగర్ టోల్‌గేట్ దాటినట్లు తెలిపాడు. అనంతరం బుర్గుల ప్రాంతంలోని ట్రూ ల్యాండ్ మార్క్ వెంచర్ సమీప లొకేషన్‌ను మొబైల్ ద్వారా షేర్ చేసిన తర్వాత అతని రెండు ఫోన్లు స్విచ్ ఆఫ్ అయ్యాయి.
పోలీసులు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించగా, హసన్ ప్రయాణించిన ఎక్స్‌ఎల్6 కారు (టీఎస్31కే4790) జూన్ 22న సాయంత్రం 7:40 గంటలకు బుర్గుల ప్రాంతంలోని లొకేషన్ వైపు వెళ్లినట్లు, అనంతరం రాత్రి 9:40 గంటలకు అక్కడి నుంచి ప్రధాన రహదారిపైకి వచ్చి జడ్చర్ల వైపు వెళ్లినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం హసన్ బంధువులు, స్థానికులు అతను పంపిన చివరి లొకేషన్ పరిసరాల్లో గాలింపు చేపట్టగా కాశిరెడ్డిగూడ శివారులోని ట్రూ ల్యాండ్ మార్క్ వెంచర్‌లో పొదల మధ్య మృతదేహాన్ని గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే షాద్‌నగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలు సేకరించారు.మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, వడ్ల వ్యాపార లావాదేవీలకు సంబంధించిన ఆర్థిక వివాదాల నేపథ్యంలో హసన్ స్నేహితులైన అరవింద్, శివాజీలు అతనితో గొడవపడి గుర్తుతెలియని ఆయుధంతో తలకు గాయపరిచి హత్య చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పోలీసులు మిస్సింగ్ కేసును అనుమానాస్పద హత్య కోణంలో విచారిస్తూ సంబంధిత చట్టపరమైన సెక్షన్లు జోడించి దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో అనుమానితులుగా భావిస్తున్న అరవింద్, శివాజీలు పరారీలో ఉన్నట్లు సమాచారం. వారిని గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



జర్నలిస్టు డైరీ,ఎల్బీనగర్ :
గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. సాగర్ రింగ్ రోడ్డు సమీపంలోని ఓంకర్ నగర్ బస్టాండ్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి బుధ వారం మధ్యాహ్నం రోడ్డుపై అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. స్థానికులు గమనించి 100కు సమాచారమిచ్చారు. ఎల్బీనగర్ పోలీస్లు సంఘ టనా స్థలానికి చేరుకుని పరిశీలించి అంబులెన్సు పిలిపించారు. అతడిని పరీక్షించిగా అప్పటికే మృ తిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వయస్సు 60 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు.


# కౌన్సిలర్ వినతికి వెంటనే స్పందించిన అధికారులు


**- మక్త మాదారం -చటాన్‌పల్లి గేట్ రహదారిపై గుంతల మరమ్మతులు పూర్తి**




రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 25 (జర్నలిస్ట్ డైరీ) :
షాద్‌నగర్ మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ సంతోషి బాయి చందులాల్ ఇటీవల రోడ్లు మరియు భవనాల శాఖ ఏఈఈ రాజశేఖర్‌కు సమర్పించిన వినతిపత్రానికి అధికారులు సానుకూలంగా స్పందించారు. మక్త మాదారం -- షాద్‌నగర్ చటాన్‌పల్లి గేట్ ప్రధాన రహదారిపై వర్షాల కారణంగా ఏర్పడిన గుంతలు, నిల్వ నీటితో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి గురువారం అత్యవసరంగా మరమ్మతు పనులు చేపట్టారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తూ రహదారిపై ఉన్న గుంతలను పూడ్చి వాహనదారులు, ప్రయాణికులకు సురక్షితమైన రాకపోకలు కల్పించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందించిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, ఏఈఈ రాజశేఖర్‌కు కౌన్సిలర్ సంతోషి బాయి చందులాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని, వార్డు ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కట్టుబడి ఉంటానని ఆమె పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార మంజూరైన 43,07,500/- నలబై మూడు లక్షల ఏడు వేల ఐదు వందల రూపాయల ఆర్థిక సహాయాన్ని 58 మంది బాధిత కుటుంబాలకు అందచేసిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.





రంగారెడ్డి జిల్లా బ్యూరో , జూన్ 25 (జర్నలిస్ట్ డైరీ) :
శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 43,07,500/- నలబై మూడు లక్షల ఏడు వేల ఐదు వందల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన చెక్కుల ను 58 మంది బాధిత కుటుంబాలకు అందచేసిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఈ సందర్భంగా తెలియచేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రవీందర్ ముదిరాజు, నాయకులు సంజీవ రెడ్డి, రఘునందన్ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, వీణ ఇబ్రహీం, మంత్రి ప్రగధ సత్యనారాయణ, చిరుమర్తి రాజు,మల్లయ్య, గోపాల్, తిరుపతి,సుధాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

### మూడు రెట్లు పెరిగిన భీమ్ యాప్ లావాదేవీలు!

ఎన్‌బీఎస్ఎల్ రూపొందించిన 'భీమ్ పేమెంట్స్ యాప్' గత 12 నెలల్లో గణనీయమైన వృద్ధిని సాధించింది. 2025 జూన్ నుండి 2026 మే మధ్య కాలంలో యాప్ ద్వారా లావాదేవీల పరిమాణం మూడు రెట్లకు పైగా పెరిగింది. 2026 మే నెలలో రూ. 26,952 కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయి. తెలంగాణలో కూడా ఇదే ధోరణి కనిపించింది, నిత్యావసరాలు, ఫుడ్ అవుట్‌లెట్స్, క్విక్ కామర్స్ వంటివి ప్రధాన వినియోగ రంగాలయ్యాయి. యూపీఐ లైట్, రూపే క్రెడిట్ కార్డ్ వంటి కొత్త చెల్లింపు విధానాలను కూడా ప్రజలు విస్తృతంగా వాడుతున్నారు.

## అబ్బా సాయిరాం..
## మళ్లీ తగ్గిన బంగారం, వెండి ధరలు..

**- తులం ఎంతంటే?**



పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా గత కొన్నాళ్లుగా ఆల్‌టైం రికార్డుకు చేరి పరుగులు పెడుతున్న బంగారం, వెండి ధరలు ఇప్పుడు కాస్త శాంతిస్తున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందం, అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకుంటున్న పరిణామాల కారణంగా గత 4 రోజులుగా బంగారం, వెండి ధరలు తగ్గుతూనే ఉన్నాయి. తాజాగా గురువారం మరోసారి ఈ ఆభరణాల ధరల్లో స్వల్ప తగ్గుదల కనిపించింది. బుధవారం ఉదయం 6గంటల నుంచి గురువారం ఉదయం 6 వరకు చూసుకుంటే.. 24 క్యారట్ల తులం బంగారంపై రూ.250 వరకు దిగొచ్చింది.

**గురువారం 6గంటలకు బంగారం, వెండి ధరలు ఇలా**

ఇక ప్రస్తుతం జాతీయ మార్కెట్‌లో 24 క్యారట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,44,320 వద్ద కొనసాగుతుండగా, 22 క్యారట్ల బంగారం ధర రూ.1,32,290గా ఉంది. ఇక 18 క్యారట్ల బంగారం ధర రూ. 1,08,240 వద్ద ట్రేడవుతుంది. అలాగే వెండి ధరలు చూసుకుంటే జాతీయ మార్కెట్‌లో కేజీ వెండి ధర రూ.2,44,900 కొనసాగుతుంది..

**దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ధరలు ఇలా**

హైదరాబాద్‌లో గోల్డ్ 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,44,320, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,32,290గా ఉంది. వెండి కిలో ధర రూ.2,39,900 ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,44,320, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,32,290 ఉంది. వెండి కిలో ధర రూ.2,44,900 ఉంది.


ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,44,470, 22 క్యారెట్ల ధర రూ.1,32,440 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,44,900 ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,44,320, 22 క్యారెట్ల ధర రూ.1,32,290 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,44,900 లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.145,630, 22 క్యారెట్ల ధర రూ.1,33,490 ఉంది. వెండి కిలో ధర రూ.2,39,900 ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,46,320, 22 క్యారెట్ల ధర రూ.1,32,290 ఉంది. వెండి కిలో ధర రూ.2,44,900 లుగా ఉంది.

## ఫుల్ ఛార్జ్‌తో 500 కిమీల జర్నీ..
## తక్కువ ధరకే భారత మార్కెట్లోకి చైనా సంచలనం..!



భారతదేశంలో ఎలక్ట్రిక్ కార్ల విప్లవం వేగంగా పుంజుకుంటున్నప్పటికీ, సామాన్య మధ్యతరగతి ప్రజలకు మాత్రం ఈవీ కల ఇంకా అందని ద్రాక్షలానే మిగిలిపోయింది. మార్కెట్లో ఉన్న కార్ల ధరలు రూ. 10 లక్షలు దాటడంతో కొనుగోలుదారులు వెనుకంజ వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రముఖ చైనా వాహన దిగ్గజం బీవైడీ, సరికొత్త బడ్జెట్ ఈవీతో భారత మార్కెట్లో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతోంది.

**మధ్యతరగతి కల నిజం కానుందా?**

మన దేశంలో లక్షలాది మంది పెట్రోల్, సీఎన్‌జీ వాహనాల నుంచి ఎలక్ట్రిక్ వైపు మారాలని ఆశపడుతున్నారు. కానీ మార్కెట్లో ఉన్న అధిక ధరలు వారి ఉత్సాహంపై నీళ్లు చల్లుతున్నాయి. ప్రస్తుతం టాటా మోటార్స్, ఎంజీ మోటార్స్ వంటి కొన్ని కంపెనీలు మాత్రమే బడ్జెట్ పరిధిలో కార్లను అందిస్తున్నప్పటికీ, పూర్తిస్థాయిలో సామాన్యుడికి అందుబాటులో ఉండే మోడళ్ల సంఖ్య చాలా తక్కువ. బ్యాటరీ తయారీ వ్యయం, ఇతర సాంకేతిక ఖర్చుల వల్ల కంపెనీలు ధరలను తగ్గించలేకపోతున్నాయి.

**అంతర్జాతీయ మార్కెట్లో 'సూపర్ హిట్'..**

చైనాకు చెందిన బీవైడీ సంస్థ ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. ఈ సంస్థకు ఉన్న అతిపెద్ద బలం ఏమిటంటే, వీరు సొంతంగా బ్యాటరీలను తయారు చేసుకుంటారు. దీనివల్ల ఉత్పత్తి వ్యయం భారీగా తగ్గుతుంది. చైనాలో ఈ కంపెనీ నుంచి వచ్చిన 'సీగల్' మోడల్ అక్కడ విపరీతమైన ప్రజాదరణ పొందింది. అంతర్జాతీయ మార్కెట్లలో దీనిని 'డాల్ఫిన్ మినీ' అనే పేరుతో విక్రయిస్తున్నారు.


## వన్డే ప్రపంచకప్ 2027లో రో-కో ఆడాలి

**సెలక్టర్లకు రవిచంద్రన్ అశ్విన్ సూచన**



వన్డే ప్రపంచకప్ 2027లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడటంపై వస్తున్న పుకార్లకు రవిచంద్రన్ అశ్విన్ గట్టి కౌంటర్ ఇచ్చాడు. వీరిద్దరిపై పనిగట్టుకుని కొందరు నెగెటివ్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డాడు. తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం వచ్చే ప్రపంచకప్‌లో రో-కో కచ్చితంగా ఆడాలని స్పష్టం చేశాడు. అలాగే బీసీసీఐ సెలక్టర్లు కూడా వీరి భవితవ్యంపై ఇప్పుడే ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుంటే.. ఎలాంటి గందరగోళం లేకుండా వారు పూర్తి నమ్మకంతో టోర్నీకి సిద్ధమవుతారని అశ్విన్ సూచించాడు. టీమిండియా స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ .. భవితవ్యంపై భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. వన్డే ప్రపంచకప్ 2027లో ఆడటమే లక్ష్యంగా రోహిత్, కోహ్లీ అడుగులు వేస్తున్నారు. కానీ వారు ఈ మెగా టోర్నీలో ఆడతారా.. లేదా అనే అంశంపై బీసీసీఐ ఇప్పటివరకు స్పష్టత ఇవ్వడం లేదు. కొందరు.. రోకో ప్రపంచకప్ ఆడరని.. మరికొందరు ఆడాలని కామెంట్లు చేస్తున్నారు. ఇదే విషయంపై అశ్విన్ మాట్లాడాడు. వీరిపై సెలక్టర్లు వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని సూచించాడు. ఇటీవల కాలంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ గురించి వస్తున్న వార్తలు బాలేవు. కొందరు పనిగట్టుకుని నెగెటివ్ ప్రచారం చేస్తున్నారు. అసలు ఎక్కడ నుంచి ఇలాంటి నెగెటివ్ ప్రచారం వస్తోందో తెలియడం లేదు. కొందరు మాత్రం ఈ ఇద్దరు ప్రపంచ కప్‌లో ఆడకూడదని గట్టిగా కోరుకుంటున్నారు. ఎందుకు ఇలాంటి ఆలోచన చేస్తున్నారో మాత్రం అర్థం కావడంలేదు. కొందరేమో వారు ఆడకపోవచ్చని అనుమానాలు వచ్చేలా మాట్లాడుతున్నారు. మరికొందరు మాత్రం రో-కో ఉంటేనే బాగుంటుందంటారు. నా వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం వన్డే ప్రపంచకప్ 2027లో రోహిత్, కోహ్లీ తప్పకుండా ఆడాలి" అని అశ్విన్ వ్యాఖ్యానించాడు. ఇదే సమయంలో అశ్విన్.. భారత సెలక్టర్లకు కీలక సూచన చేశాడు. "దక్షిణాఫ్రికా వేదికగా జరిగే వన్డే ప్రపంచ కప్‌లో కోహ్లీ, రోహిత్ ఉండాలని మీరు కోరుకుంటే.. ఇప్పుడే నిర్ణయం తీసుకోండి. అలా చేయడం వల్ల టోర్నీ నాటికి వారు పూర్తి సన్నద్ధతతో, విశ్వాసంతో ఉంటారు. ఒకవేళ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోతే.. ముున్ముందు ఈ అంశం మరింత సంక్లిష్టంగా మారుతుంది. గందరగోళానికి దారి తీస్తుంది" అని రవిచంద్రన్ అశ్విన్ తన మనసులోని మాటను బయటపెట్టాడు. రోహిత్, కోహ్లీ టెస్ట్, టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించి కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నారు. రోహిత్ ఇటీవల అఫ్ఘాన్‌తో వన్డే సిరీస్‌లో రాణించాడు. గాయం కారణంగా కోహ్లీ ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. వచ్చే నెలలో ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో వీరిద్దరూ పాల్గొనే అవకాశం ఉంది.

## 15మందితో టీమిండియా వన్డే ప్రపంచకప్ 2027 స్క్వాడ్..





వన్డే ప్రపంచకప్ 2027 లక్ష్యంగా టీమిండియా ఇప్పటి నుంచే సరికొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. త్వరలో ఇంగ్లాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్ కోసం ప్రకటించిన జట్టును పరిశీలిస్తే.. రాబోయే ప్రపంచకప్‌లో భారత్ తరపున బరిలోకి దిగే 15 మంది ఆటగాళ్లు ఎవరనేదానిపై ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, సెలెక్టర్లు ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి ఇంగ్లాండ్ పర్యటన కోసం బలిష్టమైన వన్డే జట్టును ప్రకటించింది. జూలై 19 నుంచి ప్రారంభం కానున్న ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కేవలం ద్వైపాక్షిక సమరం మాత్రమే కాదు.. రాబోయే 2027 వన్డే ప్రపంచకప్‌నకు పునాది అని విశ్లేషకులు భావిస్తున్నారు. జట్టులో సీనియర్ల పునరాగమనం, కుర్రాళ్ళకు దక్కిన అవకాశాలను బట్టి చూస్తే, రాబోయే నాలుగేళ్ల పాటు వన్డేల్లో కొనసాగే కోర్ టీమ్ ఇదేనని స్పష్టమవుతోంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ పర్యవేక్షణలో సెలెక్షన్ కమిటీ దీర్ఘకాలిక ప్రణాళికతోనే ఈ అడుగులు వేసింది. ఈ సిరీస్ కోసం భారత జట్టులోకి రన్‌మెషీన్ విరాట్ కోహ్లీ తిరిగి వచ్చారు. అయితే, అఫ్గానిస్తాన్‌తో జరిగిన వన్డేలో కేవలం 86 బంతుల్లో 110 పరుగులతో అద్భుత శతకం బాదిన యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు ఈ జట్టులో చోటు దక్కకపోవడం గమనార్హం. జైస్వాల్ స్థానంలోనే కోహ్లీ జట్టులోకి వచ్చారు. వీరితో పాటు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా, ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ కూడా జట్టులోకి తిరిగొచ్చారు. అఫ్గాన్ సిరీస్‌లో ఆకట్టుకున్న ప్రిన్స్ యాదవ్, హర్ష్ దూబే వంటి యువ ఆటగాళ్లను సీనియర్ల కోసం పక్కన పెట్టక తప్పలేదు. మెగా టోర్నీల అనుభవం దృష్ట్యా పెద్ద లీగ్‌లలో సీనియర్లకే గంభీర్ మొగ్గు చూపుతారని దీన్నిబట్టి అర్థమవుతోంది. ప్రస్తుత ఇంగ్లాండ్ సిరీస్‌కు తెలుగు ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి ఎంపికయ్యాడు. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా పూర్తి ఫిట్‌నెస్‌తో లేకపోవడం వల్లే నితీష్‌కు ఈ అవకాశం దక్కింది. అయితే, ప్రపంచకప్ 2027 నాటికి హార్దిక్ పాండ్యా గనుక పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తే జట్టులో ఆయనకే మొదటి ప్రాధాన్యత ఉంటుంది. ఐసీసీ టోర్నమెంట్‌లలో హార్దిక్ ట్రాక్ రికార్డ్ అద్భుతంగా ఉన్నందున, ఆయన జట్టులో ఉండటం ఖాయం. ఒకవేళ హార్దిక్ అందుబాటులో లేకపోతే బ్యాకప్ ఆల్‌రౌండర్‌గా నితీష్ రెడ్డి రేసులో నిలుస్తారు. ప్రపంచకప్ 2027 రేసులో ఉండే ఆ 15 మంది అంచనా జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, జస్ప్రీత్ బుమ్రా, గుర్నూర్ బ్రార్, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా.

## స్పోర్ట్స్

## కల నిజమాయే..

**నాకౌట్ బెర్తుతో చరిత్ర సృష్టించిన దక్షిణాఫ్రికా..!**





ఫిఫా వరల్డ్‌కప్‌లో దక్షిణాఫ్రికా చరిత్ర సృష్టించింది. ఏళ్ల ఎదురుచూపులకు మంగళం పలుకుతూ తొలిసారి లీగ్ దశను దాటింది. గ్రూప్ స్టేజ్ చివరి మ్యాచ్‌లో దక్షిణ కొరియాను ఓడించిన సఫారీ టీమ్ నాకౌట్‌లో అడుగుపెట్టింది. కీలకమైన గోల్‌తో తపెలో మసెకో కోట్లాది మంది ఆశల్ని నిజం చేశాడు. దాంతో.. నాకౌట్ బెర్తు ద్వారా దక్షిణాఫ్రికా ఫుట్‌బాల్‌లో కొత్త అధ్యాయం మొదలైంది. సాకర్ ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా కల నిజమైంది. ప్రతిసారి లీగ్ దశలోనే నిష్క్రమించే ఆ జట్టు ఈసారి అందర్నీ ఆశ్చర్యపరుస్తూ నాకౌట్‌కు దూసుకెళ్లింది. కెనడా, మెక్సికో, అమెరికా సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఎడిషన్‌ను సరైన సన్నాహకాలు లేకుండానే ఆరంభించిన సఫారీ టీమ్.. మెక్సికో చేతిలో కంగుతిన్నది. అయితే.. చెక్ రిపబ్లిక్‌తో డ్రా చేసుకోవడం కలిసొచ్చింది. గురువారం దక్షిణ కొరియాపై అదిరే ఆటతో లీగ్ దశ గండాన్ని దాటింది దక్షిణాఫ్రికా. ఉత్కంఠ పోరులో ఇరుజట్లు గోల్ కోసం తీవ్రంగా ప్రయత్నించాయి. చివరకు తపెలో మసెకో ప్రత్యర్థి డిఫెన్స్‌ను ఛేదిస్తూ బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపగా 1-0తో రెయిన్‌బో టీమ్ నాకౌట్ బెర్తు పట్టేసింది

# ఓటీటీ నుంచి థియేటర్లలోకి..
# 'మిర్జాపూర్ ది మూవీ' టీజర్ విడుదల!




అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై రచ్చ చేయడానికి సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో మూడు సీజన్ల పాటు ఓటీటీ ప్రేక్షకులను అలరించిన ఈ సిరీస్, ఇప్పుడు 'మిర్జాపూర్: ది మూవీ' పేరుతో భారీ ఫీచర్ ఫిల్మ్‌గా రాబోతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సినిమాకు సంబంధించిన అధికారిక టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌లో పంకజ్ త్రిపాఠి కాలీన్ భయ్యాగా, అలీ ఫజల్ గుడ్డూ భయ్యాగా, దివ్యేందు మున్నా భయ్యాగా తమ ఐకానిక్ పాత్రల్లో మళ్లీ కనిపించి అభిమానులను అలరించారు. మరోవైపు ఈ చిత్రంలో రవి కిషన్, పంచాయత్ ఫేమ్ జితేంద్ర కుమార్ కీలక పాత్రల్లో ఎంట్రీ ఇస్తూ మరింత ఆసక్తిని పెంచుతున్నారు. రెండు నిమిషాల కంటే ఎక్కువ నిడివి ఉన్న ఈ టీజర్ పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తూ, మరింత భారీ యాక్షన్ మరియు పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో సాగింది. ఈ సారి కేవలం మిర్జాపూర్ గద్దె కోసమే కాకుండా అధికారం కోసం కూడా యుద్ధం జరగబోతోందని టీజర్‌తో స్పష్టమవుతుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. కేవలం హిందీలోనే కాకుండా ఇతర భాషలో కూడా థియేటర్లలో విడుదలరాబోతున్నట్లు తెలుస్తుంది.

# ఓజి -2 సీక్వెల్‌కు పవన్ రెడీ

## సోషల్ మీడియాలో స్పెషల్ వీడియో విడుదల




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ' బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'ఓజీ 2' రానున్న విషయం ఇప్పటికే అధికారికంగా ప్రకటించగా, తాజాగా ఆ సినిమా పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం గురువారం ఒక స్పెషల్ వీడియోను సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. 'గంభీర కథ సిద్ధమవుతోంది. తుపాను రావడానికి ముందు నిశ్శబ్దం ఉంటుంది' అనే పవర్‌ఫుల్ క్యాప్షన్‌తో ఈ అప్‌డేట్ ఇచ్చారు. విడుదలైన వీడియోలో డైరెక్టర్ సుజీత్‌తో కలిసి పవన్ కళ్యాణ్ స్క్రిప్ట్ గురించి చర్చిస్తున్న విజువల్స్ ఉన్నాయి. చివర్లో పవన్ కళ్యాణ్ 'నేను రెడీ' అని చెప్పడం నెటిజన్లను, మెగా అభిమానులను విపరీతంగా ఆకర్షిస్తోంది. దీంతో 'ఓజీ 2' షూటింగ్ త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుందని స్పష్టమవుతోంది. మొదటి భాగానికి సంగీత దర్శకుడిగా పని చేసిన థమన్ ఎస్ ఈ సీక్వెల్‌కు కూడా మ్యూజిక్ అందించనున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఇప్పటికే పీక్స్‌లో ఉన్నాయి. 'ఓజీ' మొదటి భాగంలో చూపించిన పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ వరల్డ్‌ను ఈ సీక్వెల్‌లో మరింత పెద్ద స్థాయిలో, కొత్త కోణంలో చూపించనున్నారని టాక్. ప్రస్తుతం రాజకీయాలతో బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్, 'ఓజీ 2' కోసం డేట్స్ కేటాయించడంతో అభిమానుల్లో ఫుల్ జోష్ నెలకొంది.

# ఓటీటీలోకి వచ్చేసిన 'అవతార్ 3'..
# తెలుగులోనూ స్ట్రీమింగ్!




హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు జేమ్స్ కామెరాన్ అద్భుత సృష్టి, బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించిన విజువల్ వండర్ "అవతార్: ఫైర్ అండ్ యాష్" (అవతార్ 3) ఎట్టకేలకు ఓటీటీ లోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియోహాట్‌స్టార్ వేదికగా ఈ విజువల్ వండర్ బుధవారం సాయంత్రం నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రాన్ని ఇంగ్లీష్‌తో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ప్రేక్షకులు వీక్షించవచ్చు. 'అవతార్' ఫ్రాంచైజీలో వచ్చిన ఈ మూడో భాగంలో దర్శకుడు జేమ్స్ కామెరాన్ సరికొత్త ప్రపంచాన్ని చూపించారు. మొదటి భాగంలో అడవులు, రెండో భాగంలో సముద్ర గర్భాన్ని అన్వేషించిన ఆయన.. ఈ 'ఫైర్ అండ్ యాష్'లో 'యాష్ పీపుల్' (బూడిద తెగ) అనే క్రూరమైన స్వభావం గల సరికొత్త నావి క్లాన్‌ను పరిచయం చేశారు.

# అలాంటి అబ్బాయిలనే లైఫ్ పార్ట్‌నర్‌గా చేసుకోండి..


## అమ్మాయిలకు సమంత స్ట్రాంగ్ మెసేజ్

దాదాపు మూడేళ్ల గ్యాప్ తర్వాత సమంత ఫుల్ లెంగ్త్ రోల్ లో నటించిన సినిమా 'మా ఇంటి బంగారం'. జూన్ 19న విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్ టాక్ తో దూసుకుపోతోంది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబడుతూ ట్రేడ్ నిపుణులను సైతం ఆశ్చర్యపరుస్తోంది. ఇప్పటికే ఈ సినిమా రూ.50 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. అటు ఓవర్సీస్ లోనూ ఈ సినిమా కలెక్షన్లు 2 మిలియన్ డాలర్లకు చేరువగా ఉన్నాయి. సినిమాకు సూపర్ హిట్ టాక్ వచ్చిన నేపథ్యంలో బుధవారం (జూన్ 25) మా ఇంటి బంగారం సక్సెస్ మీట్ నిర్వహించారు. హైదరాబాద్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమానికి సమంతతో పాటు చిత్ర బృందమంతా హాజరైంది. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానాలిచ్చింది సమంత. ఇదే క్రమంలో రిలేషన్ షిప్స్, జీవిత భాగస్వామి ఎంపిక విషయంలో అమ్మాయిలకు కీలకమైన సలహాలు ఇచ్చింది సమంత. 'మన కెరిర్ మన చేతుల్లో ఉంటుంది కానీ రిలేషన్ షిప్ అనేది మన కంట్రోల్ లో ఉండదు. కొన్నిసార్లు అది సంక్లిష్టంగా మారుతుంది. ముఖ్యంగా మహిళలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునేటప్పుడు.. మీ విజయాన్ని చూసి ఈర్ష్య పడకుండా, గర్వంగా చెప్పుకునే, సంతోషంగా సెలబ్రేషన్స్ చేసుకునే వ్యక్తిని మాత్రమే సెలెక్ట్ చేసుకోండి' అని సమంత చెప్పుకొచ్చింది. కాగా గతంలో వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఇబ్బందులు పడింది సమంత. ఈ నేపథ్యంలో ఆమె చేసిన కామెంట్స్ ఈ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. ఇక మా ఇంటి బంగారం సినిమా విషయానికి వస్తే.. నందిని రెడ్డి ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. సమంతతో పాటు శ్రీనివాస గవిరెడ్డి, మంజూష, దిగంత్, గుల్షన్ దేవయ్య, శ్రీముఖి, గౌతమీ, ఆనంద్, లక్ష్మీ తదితరులు ఈ మూవీలో కీలక పాత్రలు పోషించారు. ట్రాలాలా పిక్చర్స్ బ్యానర్ మీద సమంత, రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరు సంయుక్తంగా మా ఇంటి బంగారం సినిమాను నిర్మించారు. సంతోష్ నారాయణన్ ఈ సినిమాకు స్వరాలు సమకూర్చారు.



# రూ.500 కోట్ల క్లబ్‌కు 'పెద్ది' దూరం..

## 'దేవర' రికార్డును అందుకోలేకపోయిన రామ్ చరణ్ సినిమా




మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోగా, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ కథానాయికగా దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగించింది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం భారీ వసూళ్లను నమోదు చేసి రామ్ చరణ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సోలో చిత్రంగా నిలిచింది. అయితే అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన రూ.500 కోట్ల గ్రాస్ మార్క్ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలే అవకాశం కనిపిస్తోంది. 'పెద్ది' విడుదలకు ముందే సోషల్ మీడియాలో రామ్ చరణ్, ఎన్టీఆర్ అభిమానుల మధ్య రికార్డుల చర్చ జోరుగా సాగింది. ముఖ్యంగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన 'దేవర' సినిమా సాధించిన వసూళ్లను అధిగమించడమే మెగా అభిమానుల ప్రధాన లక్ష్యంగా మారింది. 'దేవర'కు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా రూ.500 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించడంతో, 'పెద్ది' మరింత భారీ విజయాన్ని అందుకుంటుందని అభిమానులు ఆశించారు. అయితే విడుదలైన తొలి రోజే 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.135 కోట్ల గ్రాస్ వసూళ్లను నమోదు చేసి బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. మొదటి వారంలోనే సినిమా అద్భుతమైన కలెక్షన్లు సాధించి రామ్ చరణ్ కెరీర్‌లో అతిపెద్ద సోలో హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రం రూ.450 కోట్ల మార్క్ దిశగా అడుగులు వేస్తున్నప్పటికీ, థియేట్రికల్ రన్ ముగింపు దశకు చేరుకోవడంతో రూ.500 కోట్ల క్లబ్‌లో చేరడం కష్టమేనని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి ప్రారంభంలో కొన్ని విమర్శలు ఎదురయ్యాయి. ముఖ్యంగా జాన్వీ కపూర్ పాత్ర చిత్రీకరణపై సోషల్ మీడియాలో కొన్ని అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అయితే చిత్రబృందం వెంటనే స్పందించి కొన్ని సన్నివేశాల్లో మార్పులు చేయడం, అదనపు సీన్లను జోడించడం ద్వారా ప్రేక్షకులకు మరింత చేరువైంది. 1990ల విజయనగరం నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రంలో రవాణా సౌకర్యాలు లేని కొండ ప్రాంత ప్రజల సమస్యల కోసం పోరాడే 'పెద్ది' అనే పాత్రలో రామ్ చరణ్ కనిపించారు. కూలీగా, క్రికెటర్‌గా, రెజ్లర్‌గా మూడు విభిన్న కోణాల్లో కనిపించిన చరణ్ తన శారీరక మార్పులు, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. భావోద్వేగ సన్నివేశాలు, క్రీడా నేపథ్యం, గ్రామీణ వాతావరణం సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడిన 'పెద్ది' ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం జూలై 2 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో కూడా సినిమా అందుబాటులోకి రానుంది.

H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465